17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,29 డిశంబర్ 2023

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ సూచించారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, రంపచోడవరం మండలం ఐ.పోలవరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించడం జరిగింది. రైతులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, తూకాల విషయంలో ఎక్కడ తేడా రాకూడదన్నారు. అదేవిధంగా రంగు మారిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనాలని వ్యవసాయ సిబ్బందిని సూచించారు. దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని, ప్రభుత్వం 100 కిలోల ధాన్యం బస్తాకు 2,183 రూపాయలు, 75 కిలోలు 1,637 రూపాయలు గిట్టుబాటు రేటు ఇస్తున్నారని, అదేవిధంగా రవాణా చార్జీలు హమాలీ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని, గొనే సంచులు ముందస్తుగానే రైతులకు అందజేస్తున్నారని, కాబట్టి రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీపీ బంధం శ్రీదేవి, వ్యవసాయ అధికారి లక్ష్మణరావు వీఎఎ మురళి, రైతులు పాల్గొన్నారు.

రిలయన్స్ ఫౌండేషన్ సమాచారంతో
తక్కువ దాణా ఖర్చుతో నాటు కోళ్ళ పెంపకం

గొల్లప్రోలు, మేజర్న్యూస్ : రిలయన్స్ ఫౌండేషన్ సమాచారంతో తక్కువ దాణా ఖర్చుతో నాటు కోళ్ళ పెంచుతూ లాభాల బాట పట్టిన ఓ రైతు సక్సస్ స్టోరీ చూద్దాం రండి.. నా పేరు చల్లా బుల్లి సీతయ్య (నానాజీ) నేను రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ కు " 1800 419 8800 "కి ఫోన్ చేసి నాటు కోళ్ళ పెంచుకుంటున్నాను. వాటికి దాణా ఖర్చు ఎక్కువ అవుతుంది దాణాలో ఖర్చు తగ్గించుకోవడానికి మరియు కోళ్ళు ఆరోగ్యంగా ఉండడం కోసం తగు సలహాలు మరియు సూచనలు తీసుకుని దాణా ఖర్చు తగ్గించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాను.కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన రైతు గత 15సంవత్సరాల నుంచి వ్యవసాయం చేస్తున్నానని వరి పంట, పామ్ఆయిల్ సాగు చేస్తున్నాను. వ్యవసాయంతో పాటు కోళ్ళను పెంచుతూ ఏ విధమైన దాణా పెట్టుకోవడం వలన దాణా ఖర్చు తగ్గించు కోవచ్చని తెలుసుకోవాలనుకున్నాను. అప్పుడు నేను రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి నాటు కోళ్ళ పెంపకంలో దాణా ఖర్చు తగ్గించుకునేలా ఏమి చేయాలో అడిగాను అప్పుడు వారు ఫోన్ డాక్టర్‌కి కలుపగా ఫోన్లో డాక్టర్‌ని అడిగి తెలుసుకున్నాను. డాక్టర్ చెప్పిన విధంగా అజోల్లా మరియు సంపూర్ణ సమీకృత దాణా గురించి తెలుసుకుని తన పొలంలో రెండు అజోల్లా బెడ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగినది. మొదటిలో ఒక బెడ్ మాత్రమే ఏర్పాటుచేసుకుని, దాణా ఖర్చు తగ్గి మంచిఫలితాలు రావడంతో మరొక అజోల్లా బెడ్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగినది. ఈ రెండు బెడ్‌లు పదిహేను రోజులలో పెరిగాయి. అప్పుడు నేను రోజుకు ఒక కేజీ చొప్పున అజోల్లా తీసుకుని కోళ్ళకు ధాన్యంలో కలిపి పెట్టు కోవడంతో కోళ్ళ సైజ్ మరియు గుడ్డు సైజ్ మరియు కోళ్ళు ఆరోగ్యవంతంగా ఉన్నాయి.. అలాగే కోళ్ళకు అజోల్లాను దాణాగా వాడకా ముందు 250 కోళ్ళకు రోజుకు నాకు 200 రూపాయలు ఖర్చు అయ్యేది అప్పుడు అజోల్లా వాడిన తరువాత 250 కోళ్ళకు 100 ఖర్చు తగ్గింది. అంతేకాకుండా కోళ్ళు బలంగా మరియు ఆరోగ్యంగా తయారయ్యాయని మరియు 250 కోళ్ళ పై నాకు నెలకు 3000 రూపాయలు ఖర్చు తగ్గింది. అదే విధంగా అజోల్లా కు సంబందించి రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తగు సలహాలు, సూచనలు అజోల్లాకు సంబంధించి తీసుకొని దానిని కోళ్ళకు దాన రూపంలో పెట్టుకోవడం వలన మంచి ఫలితాలు పొందాను. అంతేకాకుండా నేను గత 6 నెలల నుంచి అజోల్లా ను దానగా వాడటం వలన నాకు 18000 దాన కు అయ్యే ఖర్చు తగ్గింది ఈ మిగిలిన ఆదాయం నాకు రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సలహాలు తీసుకోవడం వలన వచ్చింది.

ఈ రెండు అజోల్లా బెడ్ల ను నేను గత 6 నెలలుగా పోషించుకుంటూ 20 రోజులకి ఒకసారి నీరు మార్చుకుంటూ 30 రోజులకి ఒకసారి కొంత మట్టి ని తీసి కొత్త మట్టిని మార్చుకుంటూ ఏ విధమైన చెత్త, ఆకులు పడకుండా అజోల్లా బెడ్‌ను కాపాడుకుంటూ కోళ్ళ దానా ఖర్చును తగ్గించుకోవడం జరిగింది. ఆ మిగిలిన అదనపు ఆదాయాన్ని నా కుటుంబ అవసరాలకు ఉపయోగించుకుంటూ ఏ విధమైన అప్పులు చేయకుండా ఈ ఆదాయం ను ఉపయోగించుకుంటూ ఆనందంగా కుటుంబంతో జీవిస్తున్నాను. ఈ సందర్భముగా నాకు మరియు నా కోళ్ళ పెంపకం కు సంబంధించి సరైన సలహాలు సూచనలు సరైన సమయంలో ఇస్తున్న రిలయన్స్ ఫౌండేషన్ వారికి నేను నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

పేద, మధ్య తరగతి వర్గాలకి
ఆరోగ్యశ్రీ పథకం ద్వారా భద్రత

- రూ.25 లక్షల వరకు ఆరోగ్య వైద్య చికిత్సకు భరోసా

- లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డు అందచేత -కలెక్టర్ కె. మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అందరికీ మెరుగైన వైద్య సేవలు, ఆరోగ్య భద్రత పెంచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.25 లక్షల వరకు పరిమితిని పెంచడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. గురువారం ఉదయం రాజేంద్రనగర్ 3, 4 సచివాలయం పరిధిలో ఆరోగ్యశ్రీ పథకం కార్డులను లబ్ధిదారులకు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పై ప్రజలకు ఎటువంటి సందేహాలు రాకుండా అవగాహన కల్పించే ఉద్దేశంతో ఇంటింటి ప్రచారం చెయ్యడం జరుగుతోందని అన్నారు. ఇప్పటి వరకు కేవలం పేద వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఆరోగ్యశ్రీ పథకం వార్షిక ఆదాయం నేడు రూ.5 లక్షల వార్షిక ఆదాయం పొందుతున్న మధ్యతరహా కుటుంబాలకు వర్తింప చెయ్యడం జరుగుతోందని అన్నారు. ప్రస్తుతం ఆరోగ్య సేవల వార్షిక ఆర్థిక పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికీ ఈ కార్డ్ అందజేయడం జరగాలని, ఇందుకు వాలంటీర్లు ఇంటింటి సర్వే చేస్తూ వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ వారి మొబైల్‌లో ఆరోగ్య శ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకోవడం తప్పనిసరి, వాలంటీర్లు వ్యక్తిగత బాధ్యత తీసుకుని ఆమేరకు లక్ష్యాలను పూర్తి చెయ్యాలని కె. మాధవీలత పేర్కొన్నారు. సంబంధిత యాప్ లో ఒక కుటుంబ సభ్యులు డేటా ఎంట్రీ చెయ్యడం వల్ల భవిష్యత్తు లో వైద్య సేవలు అందించే సమగ్ర వైద్య, ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉండే అవకాశం ఉందన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డా పి. ప్రియాంక, ఆర్ ఎమ్ సి హెల్త్ అధికారి డా వి. వినూత్న, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టు కార్డులతో అంగన్వాడీలు సిఎంకు వినతి

- 17వ రోజుకు చేరిన రిలే దీక్షలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : జీతాలు పెంపు, ఇతర సమస్యలు పరిష్కారం కోసం రంపచోడవరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు గురువారం 17వ రోజుకు చేరుకున్నాయి. వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికు పోస్టు కార్డులతో అంగన్వాడీలు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అంగన్వాడీల పట్లచాలా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారించకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందని పలువురు యూనియన్ నాయకులు అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.రామలక్ష్మి, సింగారమ్మ, మంగయమ్మ, సత్యవేణి, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

ఎటపాక, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 2024 నూతన క్యాలండర్ మరియు డైరీను గురువారంమండల విద్యశాఖ అధికారి సరియంరాజులు,ఎటపాక తహసీల్దార్ పృథ్వి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా యుటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులకు అడ్వాన్స్‌గా నూతన సంవత్సర మరియూ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటపాక యూటీఎఫ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.వి. సాగర్, కె.శ్రీనివాస్, నాయకులు బి.వి.ప్రసాద్, రత్నరావు, నూకరాజు, మహిళా నాయకురాలు అనిగే రమాదేవి పాల్గొన్నారు.

ఆర్డీవో ఆఫీస్ ముందు వీఆర్ఏలు ధర్నా

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ ఆర్డిఓ ఆఫీసు ముందు గురువారం ధర్నా నిర్వహించారు. వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి చూపిస్తుందని దీనికి నిరసనగా గురువారం సిఐటియు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం చింతూరు ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఏపీవో సుజాతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విఆర్ఏ లు మాట్లాడుతూ మా విఆర్ఏ లపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిగా వ్యవహరిస్తుందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో దేగల వెంకటేశ్వరరావు,గోలి ప్రమీల, సారంగ ప్రసాదు, గంపల నరసింహారావు, 4 మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

జనవరి, ఫిబ్రవరి నెలలో చేపట్టనున్న
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- ప్రజా ప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేయండి
- కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : జనవరి నెలలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైయస్ఆర్ చేయూత,వైయస్ఆర్ఆసరా పథకాలను , ఆడుదాం ఆంధ్రా, 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను పూర్తి స్థాయిలోవిజయవంతంగా నిర్వహించాలని, ఇందుకు సంబంధించి అన్నీ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కే. మాధవీ లత స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా, డివిజన్,మండలస్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ దిశానిర్దేశనంచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కే. మాధవీలత మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, డాబీఆర్ అంబేద్కర్‌విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంలో క్షేత్ర స్థాయిలో చేపట్టవలసిన ప్రణాళిక పై సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను విజయ వంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా ప్రభుత్వ పథకాల కింద నిర్వహించే కార్యక్రమల కోసం ముందుగానే షెడ్యూల్ ను సిద్ధం చేసుకోవా లన్నారు. నియోజక వర్గాల స్థాయిలో స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకొని ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాలని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జనవరి 3 న కాకినాడ జరిగే కార్యక్రమంలో పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జనవరి 23వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని,జనవరి 8 కార్యక్రమాలు జనవరి 23 వరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఫిబ్రవరి 5 వ తేదీన వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించడం జరుగుతుందన్నారు. వైయస్ఆర్ చేయూత కింద జనవరి 27 నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జనవరి ఒకటి నుంచి ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. ఇంటింటి సర్వే, ఆరోగ్య డేటా నమోదు, రూ.25 లక్షల ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాల అత్యంత ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేయాలన్నారు. "ఆడుదాం ఆంధ్రా" కింద క్రీడల నిర్వహణ విషయంలో ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం క్షేత్ర స్థాయి లో అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటి కే క్రీడా బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆమేరకు కార్యక్రమా లను విజయవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఆయా పథకాల కింద మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎల్‌డివో లు పి వేణాదేవి, వి.శాంతి కుమారి, డి ఎస్ డబ్ల్యూ ఓ యం. సందీప్, జల్లా స్పోర్ట్స్ అధికారి బి ఎం ఎం శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

భూహక్కుల చట్టంతో
గిరిజన భూములపై పెత్తనం చేసే కుట్ర

- రాష్ట్ర గవర్నర్‌కు
మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి ఫిర్యాదు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టంతో గిరిజన భూములపై పెత్తనం చేసే కుట్ర జరుగుతోందని రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం మాజీ ఇన్ఛార్జ్ శీతంశెట్టి వెంకటేశ్వరరావు ఆరోపించారు. గిరిజన ప్రాంత భూములకు వర్తించకపోయినా ఈ చట్టం గిరిజనులపై రుద్దాలని ప్రభుత్వం చూస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక చట్టాన్ని ఉపసంహరిం చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం అక్టోబర్ 31 నుండి అమల్లోకి వచ్చిందని, ఈ చట్టం అమలులోకి వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం. 512 జారీ చేసిందన్నారు. ఈ చట్టంలో స్థిరాస్తి హక్కు రిజిస్టర్, వివాద రిజిస్టర్, భూమి కొనుగోలు రిజిస్టర్ రూపొందిస్తారని, ఈ ప్రక్రియపై కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదన్నారు. అభ్యంతరాలుంటే రెవెన్యూ ట్రిబ్యునల్‌కు ఆశ్రయించవచ్చునని, రాష్ట్ర స్థాయి రెవెన్యూ ట్రిబ్యునల్ తీర్పు పై హైకోర్టును ఆశ్రయించవచ్చునని తెలుస్తోందన్నారు. చిన్నకారు, సన్నకారు రైతులు సమస్యలపై రెవెన్యూ ట్రిబ్యునల్‌కు, హైకోర్టుకు వెళ్ళగలరా? అని ఆయన ప్రశ్నించారు. గతంలో భూసమస్యలు సివిల్ కోర్టు పరిధి నుండి తప్పించి, ప్రభుత్వం ఏర్పాటు చేసే రెవెన్యూ ట్రిబ్యునల్ కు అధికారం ఇవ్వడం వల్ల రైతులు నష్టపోతారని, మూడు రిజిస్టర్లు వల్ల భూములు అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రీసర్వే వల్ల అనేక గ్రామాలలో సరిహద్దులు పేరా మార్పులు సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. అటవీ చట్టాలు – ఆదివాసీ హక్కులు ఇలా అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఈ చట్టాలను అధిగమించి కొత్త చట్టం తెచ్చారా, ఈ చట్టం గిరిజన ప్రాంత భూములకు వర్తిస్తుందా? లేదా ? అని ఆయన ప్రశ్నించారు. వైస్సార్సీపీ ప్రభుత్వం ఈ విషయం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ చట్టం ప్రజా వ్యతిరేకమని, రైతుల భూములను ఇష్టం వచ్చిన వారి పేర్లలో వ్రాయించి, దోపిడీకి గురి అవుతుందని పేర్కొన్నారు. ఇది గిరిజన భూముల పై పెత్తనం చేసే కుట్ర అని, గిరిజన ప్రాంత భూములకు వర్తించకపోయినా ఈ చట్టం గిరిజనులపై రుద్దాలని ప్రభుత్వం చూస్తున్నట్లుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈవిషయంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారికి ఫిర్యాదు చేశామని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు.

బోడసకుర్రు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద 'వికసిత భారత్' మీటింగ్

అల్లవరం,మేజర్న్యూస్ : బోడసకుర్రు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద 'వికసిత భారత్' మీటింగ్ కార్యక్రమం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన మీటింగ్ జరిగినది. సదరు కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం తరపున ముఖ్యఅతిథిగా ఐఎఎస్ ఆఫీసర్ శోభిత్ గుప్తా పాల్గొన్నారు.గ్రామంలో ఉన్నటువంటి ఓఎన్జీసీ చమురు సంస్థలు ద్వారా కోట్లాది రూపాయలు సహజ విక్షేపాలను తీసుకువెళ్తున్న కేంద్ర అనుబంధ సంస్థ అయిన ఓఎన్జీసీ బోడసకుర్రు గ్రామాన్ని దత్తత తీసుకోవాల్సిందిగా కోరుతూ సదరు విషయం కేంద్ర ప్రభుత్వం నివేదించవలసిందిగా విజ్ఞాపన పత్రాన్ని సర్పంచ్ ప్రత్యేక అధికారికి అందజేయడం జరిగింది.సదరు కార్యక్రమమునకు డిపివో కృష్ణకుమారి, డిఎల్‌పివో బోజ్జి రాజు, ఎంపిడివో కృష్ణ మోహన్, ఎమ్మార్వో ప్రసాద్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పాలకవర్గ సభ్యులు అయిల నాగేశ్వరరావు, పొట్టిపోతి పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురాళ్ళపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం

- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలంలో ఏడుగురాళ్ళపల్లి సచివాలయంలో పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొని, గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదు ఎంత వచ్చిందో కూడా తెలియజేశారు. రానున్న కాలంలో కూడా ఈ సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారికి సరిచేసి, అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కోఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసాందులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలెంకు చెందిన నందం కాశీ విశ్వనాథ రవికుమార్, శ్రీలక్ష్మి దేవి దంపతులు రూ.61,511లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి చరిత్ర గురించి చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు,ఈవో ముదునూరు సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్ మరియు 2024-25 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ ను ఎంపీడీఓ నాతి బుజ్జి సభకు వివరించారు. ఈ సందర్భంగా 13,44,820 రూపాయల ఆదాయం అంచనా కాగా 13,10,290 రూపాయల వ్యయంతో 34,530 రూపాయల మిగులు బడ్జెట్‌ను ఆమోదించడంజరిగింది.

ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో జడ్పీటీసీ బోనం సాయిబాబా, ఎంపీటీసిలు, చిలువూరి బాబిరాజు, వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు కనుమూరి శ్రీనివాస్‌రాజు, సర్పంచులు, పాల నాగేశ్వరరావు, గాదిరాజు రామకృష్ణంరాజు, కరటూరి బ్రహ్మాజీ, వేముల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా పభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

- మహిళల, లబ్దిదారుల, విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా పథకాలపై అవగాహన ముఖ్యం
- అర్హత కలిగి ఉండి ఇంకా పథకాల పొందని వారిని గుర్తించడం ముఖ్య ఉద్దేశ్యం
- పాఠశాలలో కూడా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి
- ఆకట్టుకున్న ప్రకృతి వ్యవసాయ స్టాల్
- కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది

కొవ్వూరు, మేజర్ న్యూస్ : జిల్లాలో నవంబర్ 25 నుంచి జనవరి 26 వరకు రూట్ మ్యాప్ మేరకు జిల్లాలోని 512 గ్రామ సచివాలయాల పరిధిలో ప్రచార రథం ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ, లబ్దిదారులకు పథకాలు అందచేస్తున్నట్లు వికసిత భారత్ నోడల్ అధికారి, కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది తెలిపారు. గురువారం స్థానిక ఐ. పంగిండి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలోడిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్‌చతుర్వేది ఆధ్వర్యం లో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సందర్భంగా కేంద్రం ఎన్నో పథకాలు అమలు చేయడం జరుగుతోం దన్నారు.అందులో ఎంతమంది ప్రయోజనం కలిగింది, ఇంకా ఎంత మంది అర్హులు కలిగి ఉన్నారో తెలుసుకోవడం జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఆహ్వాన, ఉత్సవ్, సాంస్కృతిక కమిటీ ల ముఖ్య ఉద్దేశ్యం అని కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారి / కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల చిట్ట చివరి లబ్ధిదారుని వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేల ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి కృషి చేయాలని కోరారు. తొలుత జిల్లాలోని వివిధ శాఖలలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల శాఖల వారీగా ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారుల వివరాలు, ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారులు, వారి వద్ద నుండి అందిన అర్జీల సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంచార ప్రచార వాహనం ద్వారా సచివాలయ పరిధిలో పర్యటించి కేంద్ర పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ యాత్ర కార్యక్రమంలో లబ్దిదారులకు , మహిళలు, విద్యార్థులు భాగస్వామ్యం చాలా కీలకమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలను సమీకరించడం, చైతన్య పరిచేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జనదన్ , పారిశ్రామిక, ఉజ్వల్, హౌసింగ్ కార్యక్రమాల లబ్ధిదారులతో కేంద్ర పథకాల పై ఆరా తీశారు. పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్‌పిజి కనెక్షన్‌లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య మొదలైన ప్రాథమిక సౌకర్యాలు, తదితరాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా సంబంధిత కృషి చేయాలని, ఆమేరకు ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం కోసం " వికసిత్ సంకల్ప యాత్ర " ప్రధాన ఉద్దేశ్యం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా మానవ వనరులు సంవృద్ధిగా ఉన్నాయని, ఆ మేరకు సచివాలయ , వాలంటీర్ ద్వారా ప్రతి ఒక్క గృహాన్ని సందర్శించి ఆమేరకు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, ప్రజలను భాగస్వామ్యం చెయ్యడం జరుగుతుందని అధికారులు వివరించారు. ఈ పర్యటనలో ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరలు, ఆకుకూరలు పండ్లు తో ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు.. కూరగాయలతో రూపొందించిన ముగ్గు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార స్టాల్‌ను సందర్శించి అభినందించారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, డ్వామా పీడీ పీ. జగదాంబ, డిఆర్డీఏ పిడి ఎన్ వివిఎస్ మూర్తి, డిఎల్‌డిఓ వి.శాంత మణి, ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జి.దివ్యకు జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.దివ్య సిద్ధాంత వ్యాసం "డిజైన్ ఆఫ్ డైఎలక్ట్రిక్ రెజోనేటర్ యాంటెన్నాన్ విత్ ఇంప్రూవ్డ్ ఐసోలేషన్ ఫర్ మిమో సిస్టమ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. జి.దివ్య తన సిద్ధాంత వ్యాసాన్ని ప్రకాశం జిల్లా చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ ఈసిఈ విభాగాధిపతి డా.కె.జగదీష్ బాబు మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆర్.మధు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

బడే కృష్ణ ఆధ్వర్యంలో 'నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడ సిటీలో అందరి నోట'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముత్తా శశిధర్ ఆదేశాలతో నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడ సిటీలో అందరి నోట కార్యక్రమం గురువారం జగన్నాధపురం మునసబు గారి జంక్షన్ సెంటర్ వద్ద జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు నేటి ఈ వై.సి.పి. ప్రభుత్వం ప్రజల డబ్బులని ఏవిధంగా అక్రమ మార్గంలో దోచుకుతింటున్నదీ నాదెండ్ల మనోహర్ వెలికితీసిన వివరాలను ప్రజలకు వివరిస్తూ తెలియచేసారు. ఈ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకా అసలు రాజకీయాలకీ, ప్రభుత్వాలకీ అర్థాలు మార్చేసాడన్నారు. ఇంతకుముందు రాజకీయాలంటే ప్రజల సమస్యలపైన ప్రభుత్వాలని నిలదీయడం, పోరాటాలు చేయడంగాను, ప్రభుత్వాలు అంటే ప్రజల సంక్షేమం కోసం పాలన చేయడం అని ఉండేదని, అవి నేడు ఈ జగన్మోహన్ రెడ్డి వచ్చాకా రాజకీయం అంటే కల్లబొల్లి మాటలు, వాగ్దానాలు చేయడం, నిందలు వేయడం, దాడులు చేయడంగాను, ప్రభుత్వం అంటే ప్రతిపక్షాలమీదా, ప్రశ్నించే ప్రజల మీదా పోలీసు కేసులు పెట్టడం, హింసించడం, పథకాల ముసుగులో అవినీతి చేయడం, కోట్లాది రూపాయలను నొక్కేయడం అని అన్నారు. పరిస్తితి ఎలా ఉందంటే అవినీతి జరగని ప్రభుత్వ పథకం ఏదన్నా ఉంటే చూపించాలని సవాలు విసిరారు. అసలు అవినీతి కేసులలో బెయిల్ మీద ఉన్న జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవికి చేపట్టే నైతిక అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, బస్వాని నాగబాబు, మళ్ళీపూడి శివాజీ యాదవ్, మల్లాడి నంద కుమార్, వరిపల్లి ప్రసాద్, వెంపా ప్రసాద్, గోగు సతీష్, చోడిపల్లి సత్యవతి, దారపు శిరీష గారు, రచ్చ ధనలక్ష్మి, చింత దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలిసిన క్లాస్-4 నూతన కార్యవర్గం

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్: పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారా మారావును పెద్దాపురం డివిజన్ ఆల్ క్లాస్-4 ప్రభుత్వ ఉద్యోగులు నూతన కార్యవర్గం గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ నూతన కమిటి సభ్యులను అభినంది ంచారు. నూతన కమిటి అధ్యక్షులుగా ఎం.విజయ్ కుమార్, ఎం.వెంకటరమణ, వి.రాంబాబు, పి.శ్రీనివాస్, పి.రామా రావు, సిహెచ్.భద్రరావు, ఎం.రామారావు, కె.అప్పారావు, సిహెచ్.బుల్లి అబ్బాయి దొర, బి.గణేశ్వరరావు దొర, కె.వరలక్ష్మీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గా సమావేశానికి ముఖ్య అతిథు లుగా ఎ.పి.ఆర్.ఎస్.ఏ. పెద్దాపురం డివిజన్ యూనిట్ అధ్యక్షులు ఎం.వి.వి.భానుకుమార్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ కొప్పిశెట్టి కృష్ణ, కన్వీనర్ ఖండవిల్లి చంద్రశేఖర్, కాకినాడ పట్టణాధ్యక్షులు ముక్కే రామకృష్ణలు పాల్గొని నూతన కమిటిని అభినందించినవారిలో ఉన్నారు.

మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న దవులూరి దంపతులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్ రామ మోహనరావు పర్యవేక్షణలో వీరికి దేవస్థానం తరపున శేష వస్త్రాలు, వేద ఆశీర్వాదం, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.

విక్టరీ సోటోఖన్ కరాటే పోటీలలో విద్యార్థుల హవా

సామర్లకోట, మేజర్ న్యూస్ : విక్టరీ సోటోఖన్ కరాటే (కటాస్ & స్పారింగ్) నేషనల్ సౌత్ జోన్ ఛాంపియన్ షిప్ డి. న్ ఆర్ ఫంక్షన్ హాల్, సామర్లకోటలో నిర్వహించిన ఛాంపియన్షిప్ పోటీలలో అండర్ 8, 20 వివిధ కేటగిరీలో బంగారం పథకం మరియు రజిత పథకం ,కాంస్య పథకం సాధించిన కరాటి విద్యార్థిని విద్యార్థులకు గురువారం సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) (ఈస్ట్ గోదావరి) జగదీష్ పథకాలు వేసి సన్మానం చేశారు. ఇందులో బంగారం పతకం సాధించిన వారు కావ్య శ్రీ, పూజ, నవ్య శ్రీ లక్ష్మీ దుర్గ, శ్రీ లక్ష్మీ లత,వెంకట చరణ్, జయదీప్ రజతం పథకం సాధించిన వారు శాంతి వర్ధని, రాఫిల్ జోన్ , చంద్రిక రత్నం కాంస్యపదకం సాధించిన వారు భాగ్యనంద, వీర దుర్గ, సాత్విక, అలేఖ్య డిస్ట్రిక్ట్ లయన్స్ క్లబ్ గవర్నర్ కోటేశ్వరరావు సీనియర్ బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్ సాధించిన యన్.శ్రీ లక్ష్మీ లత కి కప్ అందించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి మెగా జూనియర్ కాలేజ్ డైరెక్టర్ గంగాధర్ చౌదరి, శ్రీ సునంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ ఏ.రమేష్, లాస్లేట్ స్కూల్ కరస్పాండెంట్ జీన్స్ ఫాథర్, శ్రీ విజయ దుర్గ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మూర్తి మరియు అంకుర స్కూల్ డైరెక్టర్ , కాశీ విశాల లక్ష్మి, కరాటే కోచ్ పిల్లి అరుణ్ కుమార్ మరియు పి.ప్రమోద్ కుమార్ హాజరయ్యారు.

రేల పండూం విజయవంతం చేయాలని కొవ్వొత్తుల ప్రదర్శన

రంపచోడవరం, మేజర్ న్యూస్ : చింతూరులో రేల పండూం విజయవంతం చేయాలని కొవ్వొత్తులతో విద్యార్థులు ప్రదర్శన చేశారు. సంస్కృతుల యొక్క ప్రతిబింబాల సాక్ష్యమే ఆదిమ తెగలు సమాజం అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడే మురళి అన్నారు. అలాగే చింతూరులో 2024 ఫిబ్రవరిలో 9,10,11 తేదీలలో జరిగే 5వ జాతీయ రేలా పండూం ఆదివాసీ సాంస్కృతిక సమ్మేళనం సెమినార్ కు ఆదివాసీలంతా అధిక సంఖ్యలో తరలి రావాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడే మురళి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్‌లో జరిగిందన్నారు.

ఈ సందర్భంగా రంపచోడవరంలోని డిగ్రీ కళాశాల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్‌లో జరిగిన సమావేశానికి ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడే మురళి మాట్లాడుతూ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో నైనా ఐటిడిఎ పరిధిలో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ పట్టభద్రులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేకంగా ఇద్దరేసి నియమించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి పోరాట యోధులు పోరాడి సాధించిన హక్కులు చట్టాలు జీవోలు మన ఆదివాసీల అస్తిత్వం, సంస్కృతి కాపాడవలసిన బాధ్యత నేటి తరం యువతి, యువకులు, విద్యార్థులపై ఉందన్నారు. అలాగే ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో అల్లూరి జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, చింతూరు మండల కేంద్రంలో జాతీయస్థాయిలో ఆదివాసి సాంస్కృతిక సమ్మేళనం 5వ రేలా పండూం మరియు సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం 10:00 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆదివాసి హక్కులు, చట్టాలు, జీవోలు, కోయ బాల సాహిత్యం, ఆదివాసీ సంస్కృతి మరియు భారత రాజ్యాంగం అనే అంశాలపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వివిధ రాష్ట్రాల ఆదివాసీ కళాకారులచే ఆదివాసీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి వచ్చే ఆదివాసీ మేధావులు, ఉద్యోగులు, కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు, విద్యార్థులు అందరూ ముందుగా తమ పేర్లను ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్లను 96420 67386 లేదా 95739 46097 లను సంప్రదించి నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రంపచోడవరం కేంద్రంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, పీజీ కాలేజీ మరియు న్యాయ విద్యా కళాశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.వసంత్ కుమార్, యం.భాను, ఉయిక భీమయ్య, జి.నరేంద్ర, సింగయ్య, పి.చరణ్, సున్నం హరీష్, సున్నం లిలయ్య, పులి రామ్, మడి దుర్గారావు, బొడ్డి కన్నరావు, కుంజా సాయి రామ్, కుంజా శివదుర్గ పాల్గొన్నారు.

చేబ్రోలులో మరీ ఇంత దారుణమా..?

- రాత్రికి రాత్రి ఇల్లు, దుకాణాలు కూల్చివేత
- రోడ్డున పడ్డ కుటుంబాలు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ శివారు 216వ జాతీయ రహదారి పక్కన సర్వే నెంబర్ 94లో ఉన్న8 దుకాణాలు రెండు నివాస గృహాలను బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు జెసిబిలు ద్వారా తమ ఇళ్ళను దుకాణాలను కూల్చివేసి మమ్మలను రోడ్డుపైకి లాగేసారని బాధిత కుటుంబీకులు పేర్కొన్నారు. ఘటనా స్థలాన్ని గొల్లప్రోలు తాసిల్దార్ పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గున్నా బత్తుల శ్రీనివాస్ గొల్లప్రోలు జడ్పీటీసీ ఉలవ కాయల నాగలోవరాజు పరిశీలించినట్లుగా బాధితులు పేర్కొన్నారు. ఇలాంటి దారుణాన్ని కనివిని ఎరగమని అర్ధరాత్రి నివాస గృహాలలో నిద్రిస్తున్న తమ పై దాడికి తెగబడి విచక్షణ రహితంగా ఆడ మగ చూడకుండా మెడ పట్టుకుని దారుణంగా బయటకు లాగేసారని అలాగే అనేక రకాల దుర్భాషలాడుతూ విధ్వంసానికి పాలు పడ్డారని చేబ్రోలు దుకాణాలు ఇల్లు కోల్పోయిన బాధితులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే బద్ద నూకరాజు నుంచి డి పట్టా భూమిని ఉలవకాయల సాంబమూర్తి హరీషల ఏసుబాబు హరీషల నాగేశ్వరరావు ఇస్రాపు కృష్ణ తదితరులు కొనుగోలు చేసి నివాస గృహాలు జీవనోపాధికి దుకాణాలు నిర్మించుకుని జీవిస్తున్న మాపై రాత్రికి రాత్రి కొంతమంది దాడి చేసి దుకాణాలలో ఇళ్లల్లో విలువైన సామాగ్రి, లక్ష నగదు, వారసత్వంగా పెంచుకుంటున్న కోడిపుంజులను తీసుకువెళ్లిపోయినట్లు స్థానికులతో పాటు బాధితులు పేర్కొన్నారు. దీనిలో భాగంగా చేబ్రోలు ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 94 లో 56 సెంట్లు ప్రభుత్వం బండి బాట భూమి కలదు ఈ భూమి వివాదం కోర్టులో పెండింగ్ ఉంది.

పశు సంవర్ధక సహాయకుల పోస్టుల భర్తీకి డిసెంబర్ 31న - కంప్యూటర్ ఆన్లైన్‌లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 9.30 నుంచి మ 12 వరకు పరీక్షలు
- డి ఆర్ వో జి.నరసింహులు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 15 పశు సంవర్ధక సహాయకుల పోస్టుల భర్తీకి డిసెంబర్ 31 న ఉదయం 9.30 నుంచి మ 12 వరకు ఆన్లైన్‌లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం పశు సంవర్ధక సహాయకులు పోస్టుల భర్తీ ఆన్లైన్ లో పరీక్షల నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డి ఆర్వో జి. నరసింహులు మాట్లాడుతూ, డిసెంబర్ 31 ఉదయం 9.30 నుంచి మ.12.00 గంటల వరకు పశు సంవర్ధక సహాయకులు పోస్టుల భర్తీ ఆన్లైన్ లో పరీక్షల నిర్వహణకు చెంది ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పశు సంవర్ధక సహాయకుల 15 పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న ఆన్లైన్ పరీక్షలు కోసం 840 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా రాజమహేంద్రవరం రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ నందు నిర్వహిస్తున్న ఆన్లైన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు, ప్రభుత్వం గుర్తించి అసలు ఫోటో గుర్తింపు కార్డు తో పరీక్ష ప్రారంభించడానికి 15 నిమిషాలు ముందే పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించవలసి ఉంటుందని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్షలు ఉదయం పరీక్ష ఉ.9.30 నుంచి ఉ .12.00 వరకు నిర్వహిస్తామని అభ్యర్థులను ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 9.15 వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31 వ తేదీన నిర్వహించే పరీక్షకు 840 మంది హాజవుతారని అధికారులు తెలిపారు. ఇప్పటికే హాల్ టికెట్స్ అభ్యర్థులకు విడుదల చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు అనుమతించమని , తనిఖీ చేసే సిబ్బందికి సహకరించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తగిన పోలీసులు సిబ్బందిని నియమించాలని, నగర పాలక సంస్థ సానిటేషన్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మెడికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధం చెయ్యలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డి ఈ వో నారాయణ, ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్ పి. గిరిజరాణి, ఏఎస్ఓ కేఎస్ఎస్ అనిల్ కుమార్, డిఎస్పి డి. రామవర్మ, ఎంపిహెచ్ఓ పి.జాన్సన్ రాజు, విద్యుత్ శాఖ డిఈఈ ఎస్. దేవయ్య, సిఎస్ ఎస్వి. గణేష్ , సిఎస్డిటి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడిల 17 వరోజు సమ్మె

సామర్లకోట, మేజర్ న్యూస్ : అంగన్వాడి లు గత 17 రోజుల నుండి సమ్మె చేస్తున్నాం. 17వ రోజు గురువారం.నాగమణి అధ్యక్షత న సామర్లకోట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద టెంట్ వేసి సమ్మె చేయడం జరిగింది. సమ్మె లో భాగంగా ముఖ్యమంత్రి గార్కి మా యొక్క సమస్యలు పరిష్కరించాలని పోస్ట్ కార్డ్ రాయడం జరిగింది. కనీస వేతనం 26 ఇవ్వాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలి. మినీ అంగన్వాడి సెంటర్స్ ని మెయిన్ సెంటర్స్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలిఅని పోస్ట్ కార్డ్స్ రాసి పోస్ట్ చేయడం జరిగింది. ఎమ్మార్వో గార్కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సమ్మెలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ నాయకులు అమలావతి, ఎస్తేర్రాణీ, మహాలక్ష్మి, మంగాలక్షి, ఫాతిమా, వాణీదేవి అంగన్వాడి వర్కర్స్,హెల్పెర్స్ పాల్గొన్నారు.

సారా అమ్మకాలపై సెబ్ పోలీసుల దాడులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ కె.వి.స్వామి ఆధ్వర్యంలో గురువారం పెద్దాపురం డివిజన్ పరిధిలో గల జగ్గంపేట మండలం, జగ్గంపేట కొత్తూరు గ్రామంలో సెబ్ సిబ్బంది ఆధ్వర్యంలో సారా స్థావరాలపై దాడి చేసి 5 లీ. నాటుసారాతో ఒక వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని, అతనికి సరఫరా చేస్తున్న అదే గ్రామానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, త్వరలో అరెస్టు చేస్తామని సెబ్ సిఐ కె.వి.స్వామి తెలిపారు. పెద్దాపురం స్టేషన్ పరిధి నందు కేసులలో ఉండి, తప్పించుకుని తి

బాదం సేవలకు మూడు లక్షల విరాళం

కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ నగరంలో విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు, అలాగే బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబుకు మూడు లక్షల విరాళాన్ని అందించారు. ఈ విరాళాలను గురువారం నగరంలో ఉన్న బాదం బాలకృష్ణ ట్రస్ట్ కార్యాలయంలో డాక్టర్ బాదం రాధా దామోదర్ మూడు లక్షల విరాళాన్ని అందించారు. బాదం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వల్ల తాను ఈ సహాయాన్ని అందించినట్లు రాధా దామోదర్ తెలిపారు. ఇందులో రెండు లక్షలు క్లినికల్ ల్యాబుకు, లక్ష రూపాయలు ఐ బ్యాంకుకు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లినికల్ ల్యాబ్ ట్రెజరర్ ఏ.ఏ.ఆర్. మోహన్ రావు, ఐబ్యాంక్ ట్రెజరర్ దాసరి సాయి కృష్ణ, ఆర్.వి. రమణ మూర్తి, బాదం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో "ఆడుదాం ఆంధ్ర"

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండల పరిధిలో చంద్రపాలేం, వెట్లపాలెమ్ గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రకు క్రీడలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు వై శివ రామ కృష్ణయ్య, పి పుల్లయ్య ల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు బాలికలకు చంద్రపాలెమ్ గ్రామంలోనూ, బాలురకు వెట్లపాలెం గ్రామంలోనూ నిర్వహించారు. మండల పరిధిలోని విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడలను ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, పలువురు వ్యాయామో పాధ్యాయులు పర్యవేక్షించారు.

29న పురందేశ్వరి కాకినాడ రాక

– కార్యకర్తలకు దిశా నిర్దేశం – కోడూరి



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఈనెల 29న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కాకినాడ పర్యటించనున్నారని, 2024 లో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి కార్యకర్తలకు ఆమె దిశా నిర్దేశం చేయనున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాకినాడ జిల్లా ఇన్చార్జి కోడూరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం11గంటలకు భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్‌కుమార్, మీడియా ప్యానలిస్ట్ దువ్వూరి సుబ్రహ్మణ్యంతో కలిసి కోడూరి లక్ష్మీనారాయణ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పురందేశ్వరి తొలిసారిగా కాకినాడ వస్తున్నారని, ఈ సందర్భంగా శక్తి కేంద్ర ఇన్చార్జిలతో సమావేశం జరగనున్నదని, ఈ సమావేశంలో వచ్చే సంవత్సరం తొలి త్రైమాసికంలో జరగనున్న సాధారణ ఎన్నికలకు కార్యకర్తలను సమాయుక్త పరుస్తూ దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందని, రాష్ట్రంలో అనేక వర్గాలు సమ్మె బాట పడుతున్నాయని, ఉద్యోగులకు జీతాలు, విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అంతంతమాత్రంగా ఉన్నాయని, ప్రశ్నించిన వారిని కేసులతో హింసిస్తున్నారని ఆయన వాపోయారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అనేక పథకాలకు సంబంధించిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తోందని కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ తన "ముద్రలు" వేసుకుంటూ ఉందని ఆయన వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.2014 సంవత్సరం నుంచి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అభివృద్ధి– ప్రజా సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని, పేదలందరికీ గూడు లక్ష్యంగా 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' కూడు లక్ష్యంగా 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' వంటి కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం రూపొందించిందని కోడూరి అన్నారు. పేదల ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తే ,రాష్ట్ర ప్రభుత్వం దాన్ని తిరస్కరించిందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నామని చెబుతున్న వైయస్సార్ ఆరోగ్య పథకం నిధులు విడుదల చేయని కారణంగా నీరుగారిపోయిందని, కార్పొరేట్ హాస్పిటల్స్ వైయస్సార్ ఆరోగ్య పథకం కింద రోగులను చేర్చుకోవడం లేదని, ఈ విధంగా ప్రజా ఆరోగ్యాన్ని వైయస్సార్ ప్రభుత్వం తూట్లు పొడిచిందని కోడూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.సుమారు 65 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో దేశంలో 97 వేల కిలోమీటర్లు జాతీయ రహదారులు నిర్మాణం జరిగితే, కేవలం 2014 నుంచి సుమారు 50వేల కిలోమీటర్లు జాతీయ రహదారులు నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని కోడూరి లక్ష్మీనారాయణ అన్నారు. ఆడపిల్లల రక్షణ కోసం 'బేటి బచావో బేటి పడావో', వృద్ధుల కోసం 'అటల్ పెన్షన్ యోజన', రైతుల కోసం 'పీఎం కిసాన్ యోజన', గ్రామాల్లో మంచినీటి సరఫరాకు 'జలజీవన్ మిషన్' వంటి పథకాలు కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేసి అమలు చేస్తోందని కోడూరి లక్ష్మీనారాయణ పథకాలను వివరించారు. ఎస్టి, ఎస్సీల అభ్యున్నతి కోసం 'ప్రధానమంత్రి అనుస్థితి జాతి అభ్యుదయ యోజన', చిన్న వ్యాపారుల కోసం 'ముద్ర యోజన' కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అద్భుత పథకాలని కోడూరి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

కాకినాడ,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చేనెల మూడవ తేదీన కాకినాడ రానున్న సందర్భంగా.. చేపట్టాల్సిన ఏర్పాట్లను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు గురువారం పర్యవేక్షించారు. ఆర్ఎంసి గ్రౌండ్ ఆవరణను అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అక్కడ చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు ఇచ్చారు. సీఎం పాల్గొనే బహిరంగ సభాస్థలి వద్ద చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఆ ప్రాంతంలో కార్పొరేషన్ పరంగా చేపట్టాల్సిన పారిశుధ్యం, ఇతర పనులపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ పింఛన్ సొమ్మును రూ.2,750ల నుంచి రూ.3,000 లకు పెంపదల చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కాకినాడ నుంచి ప్రారంభిస్తారన్నారు. అలాగే ముత్తా గోపాలకృష్ణ వారధి, రాగిరెడ్డి కళాక్షేత్రం, స్కేటింగ్ రింక్ లను కూడా సీఎం ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్య కుమారి, డీసీపీ హరిదాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, ఈఈ మాధవి, శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి

– అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం – కొండబాబు

కాకినాడ,మేజర్‌న్యూస్ : అధికారం కోసం జగన్ రెడ్డి అనేక సుష్ట వాగ్దానాలు చేసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసి,ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని లూటి చేసి, అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నాడని, నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు.నిరుద్యోగులకు ప్రతీ ఏట జాబ్ క్యాలెండర్ ఇస్తానని యువతను, మద్యపాన నిషేధం చేస్తానని మహిళలను, అమ్మ ఒడి అందరికి ఇస్తానని విద్యార్థులను, సిపియస్ రద్దు చేస్తానని ఉద్యోగులను, పక్క రాష్ట్రాల కంటే ఎక్కువ జీతం అందిస్తానని అంగన్వాడీ సిబ్బందిని, ఆశ వర్కర్లను, తన సొంత కంపెనీల ద్వారా నాశిరకం మద్యం తయారుచేసి మహిళల మాంగల్యాలు తెంచుతున్నాడని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి గత తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలు రద్దుచేసి, విద్యుత్ ఛార్జిలు పెంచనని హామీ ఇచ్చి నేడు మాట తప్పి మడమ తిప్పి రూ.64 వేల కోట్ల విద్యుత్ భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపడంతో రాష్ట్ర ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసినటువంటి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని, సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిపెట్టడం జగన్ రెడ్డి లక్షణమని, అధికారం కోసం సొంత బాబాయినే చంపి, తల్లికి చెల్లికి అన్యాయం చేసిన వాడు జగన్మోహన్ రెడ్డి అని నాలుగు సంవత్సరాలు కాలంలో ప్రజలకు స్పష్టంగా అర్థమైందనీ, మార్చాల్సింది నియోజకవర్గ ఇంచార్జ్‌లను కాదు జగన్ రెడ్డిని అన్న విషయం రాష్ట్ర ప్రజలు గ్రహించారని, జగన్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో చిత్తుచిత్తుగా ఓడించడం ఖాయమని, టీడీపీ గేట్లు ఎత్తితే వైకాపా ఖాళీ అవ్వడం ఖాయమని పేర్కొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను అడ్డుకున్న కార్మికులు

చింతూరు, మేజర్ న్యూస్ : అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని 18వ రోజు సమ్మె చేస్తున్న కార్మికులు చింతూరు మండల పర్యటనకు విచ్చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మిని ధర్నా శిబిరం వద్ద రోడ్డుపై అడ్డుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీలను అమలు చేయాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది,అనంతరం స్థానిక ఎమ్మెల్యే ధనలక్ష్మి అంగన్వాడీల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. అనంతరం అంగన్వాడి నాయకురాలు ముచ్చిక జయమ్మ, మాట్లాడుతూ మహిళల పట్ల, అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, 18 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని విధులను బహిష్కరించి రోడ్లపైకొచ్చి ఆందోళన చేయడానికి ప్రభుత్వమే కారణమని, పెరుగుతున్న ధరలకు అంగన్వాడీలకి స్తున్నటువంటి జీతాలకు శ్రమ దోపిడికి గురవుతున్నామని, ఆనాడు ప్రతిపక్షనేతగా మీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు మాట తప్పారని, సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని ఆందోళనలో రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని, ఈ సందర్భంగా 18వ రోజు సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు వెంకటరమణ, లలిత,కనకదుర్గ, భద్రమ్మ, క్రిష్టమ్మ, రాజకుమారి, దుర్గ, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు పోరాడతాం

కాకినాడ, మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ 9వ రోజు సమ్మె శిబిరంలో వంటవార్పు నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సమ్మె శిబిరానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు హాజరై మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎవరి ప్రమేయం లేకుండానే కడుపుకాలి సమ్మె పోరాటంలోకి వచ్చారని, జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లే సమ్మె చేయాల్సి వచ్చిందని, అందుకు పూర్తి బాధ్యత జగన్మోహన్ రెడ్డి వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేసే పని పూర్తి కాలమైనా, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నా పార్ట్ టైం, డైలీ వేజ్, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ పేర్లతో రాష్ట్ర ప్రభుత్వమే సమగ్ర శిక్ష ఉద్యోగులను శ్రమదోపిడి చేస్తుంటే పోరాడక ఏం చేస్తారని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 70 శాతం అక్షరాస్యత సాధించడంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల పాత్ర కీలకమైందని, తక్షణం సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ బే షరతుగా రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు జరిగేంత వరకు పోరాటం నిర్వహించాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

గురువారం శిబిరానికి ప్రజానాట్యమండలి కళాకారులు మద్దతు తెలియజేస్తూ ఉద్యమ గీతాలు ఆలపించారు. సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ, పొలబత్తుల శ్రీనివాస్ మద్దతుగా మాట్లాడారు. ప్రజానాట్యమండలి కళాకారులు కృష్ణ, రొంగల వీర్రాజు, జుత్తుగ శ్రీను, విజయ్ కుమార్ మద్దతుగా పాటలు పాడారు.గురువారం కార్యక్రమానికి అధ్యక, కార్యదర్శులు ఎం.చంటిబాబు, సత్య నాగమణి, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.వి.వి. మహాలక్ష్మి, ఏ.లోవరాజు, సహాయ కార్యదర్శులు జి.నారాయణ, శ్రీనివాస్, జిల్లా కోశాధికారి పి.రాజు, ఎం.గంగాధర్, రాధాకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు.

సాంప్రదాయ పారంపర్య వైద్యం నేడు మానవాళికి ఎంతో ఉపయోగం

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలం కేంద్రంలోని నిమ్మలగూడెం గ్రామంలో పారంపర్య మహా సంఘం, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆఫ్రిన్ ఆయుర్వేద వైద్యశాల నిమ్మలగూడెం ప్రాంగణంలో సాంప్రదాయ వైద్య విధానంపై అవగాహన ఔషధాల తయారీ గురించి శిక్షణ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఆయుష్ ప్రొఫెసర్ సురేష్ జకోటియ మాట్లాడుతూ సాంప్రదాయ పారంపర్య వైద్యం నేడు మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందని, అల్లోపతి వైద్యానికి లొంగని మొండి రోగాలు సైతం నయమవుతున్నాయన్నారు. మన వైద్య విజ్ఞానం మనతోటే అంతరించకుండా మన వారసులకు ఆయుర్వేద వనమూలిక వైద్యంలో మెలకువలు నేర్పి భావితరాలకు ఆరోగ్యాన్ని ఆయుష్షుని ప్రసాదించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆయుర్వేద వైద్యులు మొహమ్మద్ గని మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ అటవీ ప్రాంతంలో ఎంతో విలువైన ఔషధ మొక్కలు పుష్కలంగా ఉన్నాయని తాను సందర్శించిన ప్రతిసారి ఎన్నో విలువైన మొక్కలు తన దృష్టికి వచ్చాయన్నారు. అంతరించిపోతున్న ఔషధ మొక్కలను ప్రతి ఒక్కరు కాపాడి ఆయుర్వేదాన్ని బ్రతికించాలని ఆయన తెలిపారు. ప్రపంచ దేశాలు 40% నేచర్ వైద్యంతోనే రోగాలను నయం చేసుకుంటున్నారని భారతదేశం లాంటి విశాలమైన వనరులు ఉన్న క్రమంలో సంజీవిని లాంటి వనమూలికలు ఏజెన్సీ ప్రాంతంలో ఉండటం మన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కరోనా మహమ్మారి వైద్య నిపుణులు ఆనందయ్య మాట్లాడుతూ ఆయుర్వేదంలో ముందుగా రోగికి మానసిక ధైర్యం కలిగించాలని అప్పుడే మనం ఇచ్చే మూలికా వైద్యం నూటికి నూరు శాతం గుణం చూపెడుతుందన్నారు. అనంతరం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ వారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరంతర వైద్య విధాన సదస్సుకు అనేకమంది ఆయుర్వేద వైద్యులు హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రక్త పరీక్ష కేంద్రంతో పాటుగా మెడికల్ స్టోర్. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్లను ఆయుర్వేద వైద్యులు ప్రారంభించారు.

అనంతరం రాజమహేంద్రానికి చెందిన స్వచ్ఛంద సంస్థ తుమ్మవ కార్యదర్శి ఎస్కే సుభాని, అహలె హదీస్ జిల్లా అధ్యక్షులు నౌషాద్, రాష్ట్ర నాయకులు నసీర్ అహ్మద్, ఎస్.పి.ఎస్. మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ ఎస్.పి.ఎస్. అమీర్. సహాయత ట్రస్ట్ జిల్లా డైరెక్టర్ ఎస్.కే. ఇబ్రహీం, జమాల్‌ఖాన్ వైద్యులను శాలువాలను కప్పి మెమెంటోతో సత్కరించారు. ఆనందయ్య చేతులమీదుగా కరోనా మందును ఉచితంగా అందజేశారు.ఈ సమావేశంలో రిటైర్డ్ చీఫ్ సూపర్నెంట్ డా. సురేష్ జాకోటియా, గవర్నమెంట్ ఇండియన్ ఫార్మసీ తెలంగాణ; పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు వైద్య చంద్రశేఖర్ రాజు, పుత్తూరు; వైద్య అనందయ్య, నెల్లూరు; వైద్య వేణుగోపాలరెడ్డి, నెల్లూరు; వైద్య ప్రసాద్‌రావు, అనకాపల్లి; వైద్య ఎస్ రమేష్, వరంగల్; వైద్య లక్ష్మణ్, హైదరాబాద్; ముసద్దిక్, ఖజమస్తాన్, భవాని, అబ్దుల్ జబ్బార్, షేక్ వినాయ, మహమ్మద్ ఖబీర్ ఖాన్, షేక్ సుభాని, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి పారంపర్యంగా వైద్యం చేస్తున్న సంప్రదాయ వైద్యులు, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ ఇమ్రాన్ ఖాన్, ట్రస్ట్ ఇంచార్జ్ సుభాని, ట్రస్ట్ బోర్డు మెంబర్ జావేద్ పాల్గొన్నారు.

9వ డివిజన్‌లో జనసేన 'ప్రజాచైతన్య పోరాటం' యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో తల్లిబోయిన వీర వెంకట సత్యన్నారాయణ (శ్రీను) ఆధ్వర్యంలో గురువారం 9వ డివిజన్ రామాలయం సమీపంలో ప్రజా చైతన్య పోరాటం యాత్ర జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తూ ఈ వై.సి.పి ప్రభుత్వం అన్యాయాలపై ప్రజలను చైతన్యపరుస్తూ యాత్రని జరిపారు. ఈ ముఖ్యమంత్రికి పాలన అంటే టి.విలలో చానల్ బటన్లు తిప్పడం అనుకుంటున్నాడనీ ఒక ప్రణాళికాబద్ధంగా క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించడం పోయి, రాష్ట్రవ్యాప్తంగా సుమారు యాభై రోజులు ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం చూస్తుంటే ఇలా చేసేస్తే అభివృధి చెందేస్తాయా అని క్రీడాకారులకి క్రీడాభిమానులకీ నవ్వాలో యేడవాలో అర్థం కావడం లేదని అన్నారు. ఇంక ఇప్పుడు ఇంకో భయం ప్రజలకి పట్టుకుండనీ అదెంటంటే ప్రజల ఆస్తులకు సంబందించి ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు సంతకంతో యజమాని ఎవరో తేల్చేసేలా కొత్త చట్టాన్ని ఈ వై.సి.పి ప్రభుత్వం చేసిందంటున్నారనీ అసలు అధికారులపై ఒత్తిడులు ఉండబట్టేగా సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళనలు చెందుతున్నారనీ, ఇదే విషయాన్ని లాయర్లు నిరాహారదీక్షలతో నిరసిస్తున్నారన్నారు. మేధావులు మౌనంగా ఉంటే అనర్హులు రాజ్యమేలుతారన్నదానికి ఇదొక ఉదాహరణ నిరూపితమైందనీ రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారయ్యిందని వాపోయారు. అందుకే జనసేన పార్టీ ప్రజలని చైతన్య పరచి ఈ మాయదారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎన్నికలలో ఓడించాలని కోరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సోమిశెట్టి వీరబాబు, శ్రీను, అప్పన్న, చక్రి, రాంబాబు, బండి సుజాత, సోనీ ఫ్లోరెన్స్, బోడపాటి మరియా, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

6వ డివిజన్‌లో జనసేన 'ముస్లిం సచార్ యాత్ర'

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇన్‌ఛార్జ్ ముత్తా శశిధర్ ఆలోచనలతో గురువారం 6వ డివిజన్ మసీదు ప్రాంతంలో జనసేన ముస్లిమ్ సచార్ యాత్ర డాక్టర్ బాబు ఆధ్వర్యంలో జరిగినది.ఈ పాంతంలోని ముస్లిం ప్రజలతో డాక్టర్ బాబు ముచ్చటిస్తూ గత కొన్ని రోజులుగా కాకినాడ సిటీలో సచార్ యాత్ర చేస్తున్నామనీ, ఇదేమిటంటే ముస్లింల కోసం సచార్ అనే ఒక కమిటీ ఏర్పడి కొన్ని సూచనలతో ఒక రిపోర్టుని సమర్పించిందనీ వాటికి చట్టబద్ధత కల్పించి అమలు చేయాలంటూ 2019లో పవన్ కళ్యాణ్ తమ పార్టీ మేనిఫెస్టోలో పెట్టారనీ, మన రాష్ట్రంలో రెండుచోట్ల ముస్లింలని స్వయంగా కలిసారనీ అందులో ఒకటి మన కాకినాడ అని గుర్తుచేస్తారు. కాకినాడలోని ముస్లింలను ఒక పార్టీ తమ సొంతం అనుకుంటొనదనీ, అది తప్పనీ, కారణమేంటంటే గత 15 సంవత్సరాలుగా ముస్లింస్ ఏమి ఆస్థి సంపాదించుకున్నారని ప్రశ్నించారు, సొంతంగా ఇళ్ళు కట్టుకోగలిగారా, పొనీ వాళ్ళ మతపరమైన ఆస్థులు ఏవైనా పెరిగాయా అని ప్రశ్నించారు. 2009 తరువాత ఎలాంటిదీ లేదని, ముస్లింలకి ఆఖరుసారి రెవిన్యూకాలనీలో మసీదు కట్టింది ముత్తా గోపాలక్రిష్ణగారి హయాములో అని గుర్తుచేసారు. అప్పుడే కొత్త బరియల్ గ్రవుండ్ మంజూరు జరిగాయన్నారు.

ఆ తరువాత ఉన్న మసీదులపై మేడ వేసుకోడమో లేక జనరేటరో, ఏసి పెట్టుకోడమో తప్ప ఇంకేమీ జరగలేదన్నరు. 28 వేల ఇళ్ళూ ఇచ్చామని చెప్పుకుంటున్న ప్రభుత్వం అందులో ఎంతమంది ముస్లింలకు ఇళ్ళు ఇచ్చారో బహిర్గతం చేయాలన్నారు. ఇంతమంది ముస్లింలతో గృహప్రవేశం చేసామని చూపించండి మీతో వస్తాము అపుడు మీరు చేసారని ఒప్పుకుంటా అని అన్నారు. జనసేన పార్టీ ముస్లిం వర్గాల ప్రయోజనాలని కాపాడతుందని హామీ ఇస్తూ రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశంల ఉమ్మడి ఆధ్వర్యంలోని కూటమికి మద్దతు ఇవ్వాలిసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ మొయినుద్దీన్, అజార్, రజాక్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ళ చరిత్ర గల ఇల్లు దగ్ధం

– బాధితులను పరామర్శించిన డిపిఐఎస్ నాయకులు నాసా సిబ్బంది

కోటనందూరు, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా, కోటనందూరులో మార్కెట్ సమీపంలో ఒక పురాతన ఇల్లు దగ్ధమైనది. ఈ ఇంటిని నిర్మించిన దివంగత నత్తల సత్యం ఒక పేరుగాంచిన మహా దళిత నాయకుడు. అప్పట్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాదయాత్ర చేసిన నాయకుడు నత్తల సత్యం. ఆ నాయకుడికి ఏకైక కుమారుడు సత్యనారాయణ. ఈయన కూడా సుమారు నెల రోజుల క్రితం గుండెపోటుకు గురై చనిపోయాడు. ఈయనకు భార్య కుమారుడు కుమార్తె కలరు. కుటుంబ పెద్దదిక్కు అయినటువంటి ఇద్దరూ మరణించడం వల్ల ఈ కుటుంబం రోడ్డున పడినది. ఉన్న ఈ ఒక్క ఇల్లు కూడా ఈరోజు దగ్ధం కావడం వలన ఉండడానికి నిలువ నీడ లేకుండా పోయింది. ఈ కుటుంబాన్ని ఈరోజు దళిత ప్రగతి ఐక్య సంఘం మండల ప్రెసిడెంట్ కడితి నూకరాజు వారి బృందం నాసా వారి బృందం వచ్చి పరామర్శించి బాధిత కుటుంబానికి నాసా డిపిఎస్ ద్వారా తగిన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుపల్లి రాజు, యగ్గాడ గంగరాజు, మేడికొండ నూకరాజు, ఏనుగుపల్లి ప్రవీణ్, దళిత ప్రగతి ఐక్య సంఘం సభ్యులు తదితరులు పరామర్శించిన వాటిలో ఉన్నారు.

సారాయి కేసులో ముద్దాయికి రూ.25 వేలు జరిమానా

సామర్లకోట, మేజర్ న్యూస్ : సారాయి కేసులో ఒక ముద్దాయినుండి రూ.25వేలు జరిమానా వసూలు చేసి గురువారం ప్రభుత్వంనకు జమచేసినట్లు ఎక్సైజ్ కాకినాడ నార్త్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె రామమోహనరావు తెలిపారు.

గురువారం ఆయన మాట్లాడుతూ సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామానికి చెందిన నాటు సారాయి వ్యాపారి నురుకుర్తి వెంకటలక్ష్మి అనేకమార్లు సారాయితో పట్టుబడగా, ఆమెను ఈ ఏడాది జూన్ 6వ తేదీన సామర్లకోట మండల తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయగా, ఆమె తన వ్యాపారం మానకుండా సెప్టెంబర్ 5న తిరిగి పట్టుబడటంతో తహసిల్దార్ ఆదేశాలతో ఆమె నుండి రూ.25 వేలు వసూలు చేసి ప్రభుత్వంనకు జమచేసినట్లు ఆయన చెప్పారు.

గ్రేస్ తాబేర్నాకిల్ చర్చ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న బొమ్మి ఇజ్రాయిల్

అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం గోడి గ్రామం గోడిపాలెం గ్రేస్ తాబేర్నాకిల్ చర్చ్ లో పాస్టర్ వర్ధనపు సాల్మన్ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపేలా క్రీస్తు మార్గనిర్దేశం చేశారని నిస్సహాయులపై కరుణ సాటివారిపై ప్రేమ సహనం చూపేలా మహోన్నత సందేశాన్ని ఇచ్చారని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ యు.ప్రసాద్, ప్రసంగికులు పాస్టర్ ఆర్.జోసెఫ్, నవుంద్రు సూర్యనారాయణ, రేవు శ్రీనివాసరావు, వర్ధనపు కృష్ణ, జల్లి ఏడుకొండలు, మాకే వెంకటరమణ, జంగా దుర్గ ప్రసాద్, రొక్కాల త్రిమూర్తులు, బల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'సిహెచ్ఎస్ఎన్-2023' అంశంపై 4వ అంతర్జాతీయ సదస్సు

కాకినాడ,మేజర్న్యూస్ : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ ప్రాంగణంలో జెఎన్‌టియుకె, విశాఖపట్నంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయో ఇన్ఫర్మాటిక్స్ అండ్ కంప్యూటేషనల్ బయాలజీ (ఐబిసిబి), ప్రొ.సిహెచ్ఎస్ఎన్ రీసెర్చ్ ఫౌండేషన్ మరియు హైదరాబాద్‌లోని బయో యాక్సిస్ డిఎన్ఏల సంయుక్త ఆధ్వర్యంలో ప్రొ.సిహెచ్.సత్యనారాయణ సంస్మరణార్థం మరియు జెఎన్‌టియుకె తొలి ఉపకులపతి ప్రొ.అల్లం అప్పారావు గారి జయంతిని పురస్కరించుకుని "కంప్యూటర్ విజన్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, స్మార్ట్ డివైజస్ అండ్ నెట్‌వర్క్స్ (సిహెచ్ఎస్ఎన్-2023)" అను అంశంపై నాల్గవ అంతర్జాతీయ సదస్సు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. మొదటి రోజు గురువారం ఉదయం సెనేట్ హాలులో నిర్వహించిన ప్రారంభ సదస్సులో ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు విచ్చేయగా విశిష్ట అతిథులుగా అమెరికాలోని వాల్డెన్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డా.రఘు బి.కొర్రపాటి, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు. మలేషియాలోని మల్టీమీడియా యూనివర్శిటీ నుండి డా.ఆర్.కానేసరాజ్ ముఖ్యవక్తగా విచ్చేయగా జెఎన్‌టియుకె కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి) ప్రొ.డి.హరిత సదస్సుకు జనరల్ ఛైర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అన్ని రంగాలలో ఆధిపత్యం చెలాయిస్తూ వినూత్న ఆవిష్కరణలకు మూలబిందువుగా మారిందన్నారు. సిహెచ్ఎస్ఎన్ పేరుతో

అంతర్జాతీయ స్థాయిలో ఇటువంటి సదస్సు నిర్వహించడం పట్ల నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వాల్డెన్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డా.రఘు బి.కొర్రపాటి మాట్లాడుతూ బీటెక్ స్థాయి నుండే పరిశోధనల్లో ఆసక్తి కనబరుస్తూ నాణ్యమైన ఆవిష్కరణల దిశగా సాగాలన్నారు. పరిశోధన ఎలా మొదలుపెట్టాలనే అంశంపై విద్యార్థులకు మరియు పరిశోధనా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత మాట్లాడుతూ ఇటువంటి వేదికలకు బాటలు వేసిన ప్రొ.సిహెచ్.సత్యనారాయణ కృషి శ్లాఘనీయమని కొనియాడారు.సదస్సుకు ముఖ్యవక్తగా వ్యవహరించిన డా.ఆర్.కనేస్‌రాజ్ మాట్లాడుతూ పరిశోధన విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి సిహెచ్ఎస్ఎన్ అంతర్జాతీయ సదస్సు చాలా మంచి వేదిక అన్నారు. ఏఐ-డ్రైవెన్ డిఫెక్ట్ ప్రిడిక్షన్: పేవింగ్ ద పాత్ ఫర్ సస్టయినబుల్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ అనే

అంశంపై రీసెర్చ్ స్కాలర్స్‌కు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు.సదస్సు జనరల్ ఛైర్ ప్రొ.డి.హరిత మాట్లాడుతూ సిహెచ్ఎస్ఎన్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లను భవిష్యత్తులోను కొనసాగిస్తామన్నారు.

రెండవ రోజు జరిగే సదస్సుకు మలేషియాలోని యూనివర్శిటీ కెబాంగ్‌సాన్ నుండి డా.సరహని హరుణ్, ఇండోనేషి యాలోని టెల్కాన్ యూనివర్శిటీ నుండి డా.మీరా కానియా సబారి యాలు ముఖ్యవక్తగా విచ్చేస్తారన్నారు.యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, సిఎస్ఈ విభాగాధిపతి ప్రొ.ఓ.శ్రీనివాస రావు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈ సదస్సులో జెఎన్‌టియుకె డైరెక్టర్‌లు, విభాగాది ,పతులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, 100మంది పరిశోధక విద్యార్థులు మరియు 200మంది ఇంజనీరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఉత్తరాలు ద్వారా నిరసన తెలియజేసిన అంగన్వాడీలు

పెరవలి, మేజర్ న్యూస్ : అంగన్వాడీ వర్కర్స్ సమ్మె 17వ రోజుకీ చేరుకున్న సందర్భంగా రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డిసెంబర్ 28వ తేదీ గురువారం అంగన్వాడీ పెరవలి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్. హెల్పర్స్ నిడదవోలు ఉండ్రాజవరం పెరవలి మండలాల సమ్మె శిబిరాలు నుండి ముఖ్యమంత్రికి ఉత్తరాలు ద్వారా తమ డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ఉత్తరాలు పోస్టు బాక్స్ లో వేశారు. ఈ సందర్భంగా పెరవలి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జువ్వలరాంబాబు ముఖ్యమంత్రికి. ఉత్తరంలో రాయవలసిన డిమాండ్స్ చదివి వినిపించి ఉత్తరాలు రాయించారు. 1అంగన్వాడీ వర్కర్స్. మినీ వర్కర్స్ మరియు హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. 2కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి 3ఈ లోపు తెలంగాణ కంటే వెయ్యిరూపాయలు పెంచి ఇస్తామన్న మీ హామీని నిలబెట్టుకోవాలని 4సుప్రీం కోర్టు తీర్పు గ్రాట్యుటీ అమలు చేయాలని 5చివరి నెల వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలి ఈ 5డిమాండ్స్ పోస్టు కార్డు మీద రాసి సీఎంగారికి పంపించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సూర్య కాంతం మేరీ విక్టోరియా గంటా మాధవి ధనలక్ష్మీ. కృష్ణ వేణి నాగవేణి లక్ష్మీ కుమారి దుర్గా లక్ష్మి రామలక్ష్మి దుర్గ కన్యాకుమారి విజయ రంగనాయకమ్మా. జానకి ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరంలో 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టాల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాచవరపు శివన్నారాయణ పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తొలుత ఆయన మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని 49 సంవత్సరాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిందని అన్నారు. దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుకు తీసుకెళ్లిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అంబాజీ పేట మండల అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ, మామిడికుదురు మండల అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ, అమలాపురం నియోజక వర్గ కన్వీనర్ వాకపల్లి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్, అడగళ్ళ నారాయణరావు, అన్నాబత్తుల బాబులు తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీల పోస్టు కార్డు ఉద్యమం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం సమ్మె శిబిరం నుండి పోస్టు కార్డులు వ్రాసి పంపించారు. యూనియన్ నాయకురాలు దాడి బేబి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను చూడడం గాని, వినడం గాని, మాట్లాడటం గాని చేయడం లేదని, అందుకే ఆయనకు ఉత్తరం ద్వారా సమస్యను తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సీతారత్నం, ఐతి ప్రియ రంజని, పేపకాయల వీరవిజయ లక్ష్మీ, టి.ఎల్.పద్మ, సావిత్రి, స్నేహల, కాలె దేవి, నెహ్రూ కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంతలక్ష్మీ, తులసి, వరలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో మున్సిపల్ కార్మికులు నిరసన

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, వారంతపు సెలవులు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలని, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా గురువారం పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికులు చెవిలో పువ్వులతో నిరసన నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు సమ్మెకు మద్దతు తెలుపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్, వర్రే గిరిబాబు, ఈశరపు దుర్గాప్రసాద్, సింగంపల్లి సింహాచలం, ముత్యాల దుర్గ, వర్రే భవాని, మడికి మోహనరావు, దొండపాటి శేషారావు, యాసలపు శ్రీకాంత్, వర్రే రాజేష్, కె.వి.రమణ, బాసిన భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ రాయితీ పొందాలంటే ఇ-కెవైసి తప్పనిసరి

- ఇ-కెవైసి ప్రారంభించిన తలాటం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : వంటగ్యాస్ సబ్సిడి పొందాలంటే విధిగా ఇ-కెవైసి చేయించుకోవాలని శ్రీ గంగా హెచ్‌పి గ్యాస్ మేనేజింగ్ పార్టనర్ తలాటం గంగాధరరావు పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నవారు గ్యాస్‌ను వినియోగిస్తున్న వారికి సిలిండర్‌కు వచ్చే సబ్సిడిని రాయితీ వారిగా బ్యాంక్ ఖాతాలో కేంద్ర ప్రభుత్వం వేస్తుందని, ఈ రాయితీలు పొందేందుకు వినియోగదారులు తమ ఆధార్ కార్డులను, గ్యాస్ కార్డులను గ్యాస్ ఏజెన్సీ వద్దకు తీసుకువచ్చి ఇ-కెవైసి చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఇ-కెవైసిని ఆయన ప్రారంభించారు. గ్యాస్ డెలివరీ బాయ్‌లకు తమ పరిధిలో గల వినియోగదారులకు ఇ-కెవైసి మిషన్లు అందజేయడం జరిగిందని, దీనిలో భాగంగా వినియోగదారుల ఇళ్ళ వద్దకు గ్యాస్ డెలివరీ బాయ్‌లు వచ్చి వినియోగదారులతో ఇ-కెవైసి చేయించుకోవడం జరుగుతుందని, వినియోగదారులు గ్రహించి సహకరించాలని ఆయన తెలిపారు. స్థానిక గంగా హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ వద్ద కూడా ఆఫీస్ పనివేళలలో ఇ-కెవైసి చేయబడునని పేర్కొన్నారు.

అంబేద్కర్ ఆశయాలతో భగత్ సింగ్ సిద్ధాంతాలతో పుట్టిన పార్టీ జనసేన పార్టీ...

- ప్రజల అవసరాలే మాకు ముఖ్యం

- జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ..

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : అంబేద్కర్ ఆశయాలు, భగత్ సింగ్ సిద్ధాంతాలు, బడుగు బలహీన వర్గాల ఆశయంకోసం, కొనెదల పవన్ కళ్యాణ్, ఆలోచనలతో, ప్రజల కోసం, పుట్టిన పార్టీనే జనసేన పార్టీని,వరరామచంద్రాపురం,మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, స్పష్టంచేశారు. గురువారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రంలో చకచకా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయని జనసేన (ప్రతిష్ట)గ్రాఫ్ రోజు,రోజుకు,ప్రజల్లో పెరుగుతుందని,ఆయన తెలిపారు.రాష్ట్రం అల్లకల్లోలం అవుతోందని,ఒకప్రక్క,అంగన్వాడీలు గత 16 రోజులుగా ఆందోళనలు చేస్తుంటే కనీసం చర్చలకు ప్రభుత్వం ఆహ్వానించక పోవడం ఏంటనీ ఆయన ప్రశ్నించారు. మరో ప్రక్క కార్మిక క్రింది స్థాయి ఉద్యోగులు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి క్రికెట్ ఆడుకుంటా శోభ్యం చూస్తున్నారని విమర్శించారు.విలీన మండలాల్లో (గోదావరి వరదలు)పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్,తదితర అంశాలపై కనీసం స్పందించడం లేదని ఆయన అన్నారు.ఏటా వరదల్లో ఈ బాధలు భరించాలాని ఆయన ప్రశ్నించారు? ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కొత్త నాటకానికి తెరలేపారని,కేంద్రం ఇస్తే ఇస్తాను,లేకుంటే పరిస్థితి లేదని చెప్పడం విడ్డురంగా ఉందని ఆయన విమర్శించారు.నాడు ప్రగల్భాలు పలికి,నేడు చేతులెతే యడం,ఏమైనా పద్ధతిగా ఉందాని ఆయన ప్రశ్నించారు? మారుతున్న పరిస్థితుల్లో తెలుగుదేశం,జనసేన,కూటమికి పట్టంకడితే! అన్నీ సమస్యలు పరిస్కారంచేయడానికి, పవన్ కళ్యాణ్ శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సమయం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజలు,మేధావులు,యువత,నిరుద్యోగులు,విద్యావేత్తలు, కార్మికులు,రాజకీయ విశ్లేషకులు, అందరూ 2024 ఎన్నికల్లో అంతిమంగా అద్భుతమైన తీర్పు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన చెప్పారు.కొద్దిరోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజల సమస్యలపరిస్కారానికి జనసేన పార్టీ,పోలవరం నిర్వాసితుల సమస్యలపై ఖచ్చితమైన హామీతో ఉమ్మడిగా(జనసేన పార్టీ,తెలుగుదేశం పార్టీ) ప్రజల ముందుకు వస్తామని ఆయన తెలిపారు.కనీసం పోటీ చేసే పరిస్థితి కూడా అధికార పార్టీలో లేదని,రాజీనామా చేసి పారిపోయే పరిస్థితి దాపురించిందని ఆయన ఎద్దేవా చేశారు. రాబోవు ప్రభుత్వం ఉమ్మడి ప్రభుత్వమని ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన చెప్పారు.

ఘనంగా ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ జన్మదిన వేడుకలు

పెరవలి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు ఇండియన్ హెయిర్ ఇండస్ట్రీస్ అధినేత రవళి స్పిన్నర్స్ వ్యవస్థాపకులు వంక రవీంద్రనాథ్ జన్మదిన వేడుకలు తణుకు లోని ఆయన స్వగృహం వద్ద డిసెంబర్ 28వ తేదీ గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురునాయకులు లైన్స్ క్లబ్ మెంబర్లు అధికారులు అనధికారులు ఉదయం నుండి వంక రవీంద్రనాథ్ స్వగృహానికి వచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డిస్ట్రిక్ లైన్స్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు వైస్ గవర్నర్ పాపారావు నాయుడు పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కార్మూరి నరసింహారావు మాదిరెడ్డి బాబుజీ రావుతదితరులు రవీంద్రనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రస్తుతం మల్టిపుల్ కౌన్సిల్ చైర్పర్సన్ గా సేవలు అందిస్తున్న వంక రవీంద్రనాథ్ సేవామూర్తి, నిగర్వి, అజాత శత్రువు అన్నారు లయన్స్ జిల్లా గవర్నర్ గా వారి నాయకత్వం లో తనదైన చెరగని ముద్ర వేశారు అన్నారు తణుకు గవర్నమెంట్ హాస్పిటల్ లో స్థాపించిన వంక సత్యనారాయణ నాగమణి మెమోరియల్ లయన్స్ డయాలసిస్ యూనిట్ కి ప్రధాన దాతగా ఉండి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలోని కిడ్నీ బాధితులకు అండగా నిలిచిన ప్రాణదాత వంక రవీంద్రనాథ్ అన్నారు సెకండ్ సెంచరీ అంబాసిడర్ గా లయనిజానికి చక్కటి సేవలు అందిస్తున్న వంక రవీంద్రనాథ్ సేవలు మరువలేనివి అన్నారు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాజమండ్రి డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ బీవీ కళ్యాణ్ అసిస్టెంట్ క్లియ మేనేజర్ శ్రీకిరణ్ తణుకు బ్రాంచ్ మేనేజర్ కె ఎస్ రాజశేఖర్ తణుకు ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ ఏఓఐ అధ్యక్షులు సలాది ఉదయభాస్కర రావు లు వంక రవీంద్రనాథ్ కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా రాజమండ్రి డివిజన్ ఎల్ఐసి మార్కెటింగ్ మేనేజర్ బి.వి కళ్యాణ్ మాట్లాడుతూ సేవా భావంతో పరిపూర్ణ వ్యక్తిత్వం ఉన్న వంక రవీంద్రనాథ్ యువతరానికి ఒక ఆదర్శం స్ఫూర్తి అన్నారు పారిశ్రామిక రంగంలో చక్కటి పరిశ్రమలు స్థాపించి ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించిన వ్యక్తి వంక రవీంద్రనాథ్ అని పేర్కొన్నారు జన్మదిన వేడుకలకు విచ్చేసిన పలువురు ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ ఎమ్మెస్ఎంఈ చైర్మన్ గా వంక రవీంద్రనాథ్ హయాంలో తనదైన పాలనముద్ర వేసి ఇండస్ట్రియల్ క్యారిడర్స్ ఏర్పాటు చేసిన అభివృద్ధి సాటి లేనిది అన్నారు ఈ సందర్భంగా తణుకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్ జిల్లాలోని వివిధ లైన్స్ క్లబ్ లకు చెందిన ప్రెసిడెంట్లు కార్యదర్శులు మెంబర్లు తోపాటు ఇండియన్ హెయిర్ ఇండస్ట్రీస్ ఆర్కే హెయిర్ ఇండస్ట్రీస్ రవళి స్పిన్నర్స్ ఎస్వీఆర్ స్పిన్నర్స్ సంస్థలకు చెందిన ఉద్యోగులు కార్మికులు వంక రవీంద్రనాథ్ కు పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుకై సమ్మెకు సిద్ధం కండి

- బకాయి వేతనాలు తక్షణమే మంజూరు చేయాలి

- మున్సిపల్ కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా నేత తోకల ప్రసాద్ పిలుపు

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 27 నుండి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికై సమ్మె జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం గడువు వల్ల సమ్మె వాయిదా వేసిన సంగతి అందరికీ తెలిసినదే. జనవరి 5 తేదీలోపు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే జనవరి ఆరవ తేదీన సమ్మె యధావిధిగా కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ తెలియజేశారు. కాకినాడలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై 14 సర్కిల్‌లో భాగంగా గురువారం ఉదయం స్థానిక కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వెనకున్న 10, 11 సర్కిల్‌లలో కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని, వారి పదవి కాలం పూర్తయ్యేలోపు మాకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, జనవరి మూడో తేదీన కాకినాడకి వస్తున్న సందర్భంగా ఆయనకు సమస్యలతో కూడిన మా డిమాండ్స్ వినతి పత్రాలు అందజేస్తామని ఆయన అన్నారు. కాకినాడ కార్పొరేషన్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులకు కుట్టుకూలీ బకాయి వేతనాలు ఉన్నాయని, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ బకాయి వేతనాలు, దహన సంస్కార మట్టి ఖర్చులు, కోవిడ్, టాయిలెట్ కార్మికులకు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరణ, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు తదితర డిమాండ్ల సాధనకై జనవరి 5వ తేదీ అనంతరం ఆరవ తేదీన సమ్మె ఉధృతం చేస్తామని, ఈ రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్స్ పరిష్కరించాలని, సిఎఫ్ఎంఎస్ నుంచి రావాల్సిన నిధులు తక్షణమే మంజూరు చేయాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలుకై పోరాట సమ్మెకు సిద్ధం కావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాలిపూడి శ్రీనివాస్, నిమ్మకాయల ఈశ్వరరావు, సురేష్, ప్రసాద్, భవాని, కుమార్, శ్రావణి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలలో రాణించిన నాగబాబు

- అభినందించిన కమిషనర్ నాగ నరసింహారావు

కాకినాడ, మేజర్ న్యూస్ : ఒంగోలు జిల్లా రామయ్యపట్నంలో ఈనెల 24, 25 తేదీల్లో జరిగిన రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్- 2023 పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి యాతం నాగబాబును నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు గురువారం అభినందించారు. కాకినాడ జిల్లా నుంచి పోటీల్లో పాల్గొన్న నాగబాబు 200, 400, 800 మీటర్ల పరుగు పందెంలో మూడు విభాగాల్లోనూ ప్రథమ స్థానంలో నిలిచి మూడు బంగారు పతకాలు సాధించారు. 4×100 మీటర్లలో కాంస్య పతకం సాధించారు. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకు ముంబైలో జరిగే 43వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు కూడా ఆయన ఎంపికయ్యారు. 2013 నుండి 2023 వరకు జరిగిన వివిధ జాతీయ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ ఓపెన్ మీట్ నందు పరుగు పందెం 100, 200, 400, 800, 1500 మీటర్ల & రిలే వివిధ విభాగములలో పాల్గొని ఇప్పటి వరకు మొత్తం 60 పతకాలు సాధించిన నాగబాబును కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. గోల్డ్ మెడల్స్ సాధించడం ద్వారా నాగబాబు కాకినాడ ప్రతిష్టను మరింత పెంచారని కమిషనర్ నాగ నరసింహారావు పేర్కొన్నారు.

బచ్చు ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం

- ఛైర్మన్ బచ్చు అవినాష్ దేవిచంద్ర

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : బచ్చు ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ బచ్చు అవినాష్ దేవిచంద్ర తెలిపారు. గురువారం పెద్దాపురం బచ్చు ఫౌండేషన్ అసెంబ్లీ హాలు నందు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఛైర్మన్ బచ్చు అవినాష్ దేవిచంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ బచ్చు అవినాష్ దేవిచంద్ర మాట్లాడుతూ ఫౌండర్ కోటేశ్వరరావు ఆదేశాల మేరకు నూతన కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందని, నూతన కమిటి ద్వారా సేవా కార్యక్రమాలుచొరవ చూపించి ప్రజలకు సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అ

నేడు విద్యుత్‌కు అంతరాయం

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం పి.గన్నవరం మండలం పి గన్నవరం సెక్షన్ పి గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కె.వి ముంగండ ఫీడర్ వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం గంటల రెండు గంటల వరకు పోతవరం ముంగండ, ముంగండ పాలెం కె. ముంజవరం ,కటారు లంక కారు పల్లిపాడు, ఉలిశెట్టి వారి పాలెం గాజులగుంట ఆర్ ఏనుగుపల్లి వై కొత్తపల్లి కె ఏనుగుపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అలాగే పి గన్నవరం సెక్షన్ నరేంద్రపురం సబ్ స్టేషన్ పరిధిలో గల 11కె.వి జి పెదపూడి ఫీడర్ వివిధ మరమ్మత్తుల కోసం ఆదిమూలం వారి పాలెం బెల్లంపూడి వైఎస్ పాలెం జీవి పాలెం ఊడిమూడి ఊడిమూడిలంక, జి పెదపూడి, జి పెదపూడి లంక మరియు పశ్చిమగోదావరి జిల్లా పెదమల్లం లంక అణగారిలంక విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున సదరు గ్రామాల ప్రజలు విషయాన్ని గమనించి మా విద్యుత్ సిబ్బందికి సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం రవికుమార్ తెలిపారు.

అగ్ని బాధిత కుటుంబానికి రాజవొమ్మంగి పోలీసులు సహాయం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: మండలంలోని లాగరాయి గ్రామంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇల్లు పూర్తిగా దగ్ధం కాగా రెండు కుటుంబాలు కట్టుబట్టలతో వీధిన పడ్డారు. గ్రామానికి చెందిన పొట్ట బోయిన ఎర్రయ్య, పండు కు చెందిన తాటాకిళ్ళు కాలిపోగా గృహోపకరణ వస్తువులు, బట్టలు, నిత్యవసర వస్తువులు కాలి బూడిదయ్యాయి. సమాచారం తెలుసుకున్న రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు, ఎస్సై ఎస్ వెంకయ్య సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి బియ్యం, కిరాణా, కూరగాయలు అందజేశారు. గ్రామ సర్పంచ్ మిరియాల గని లక్ష్మి, ఆదివాసి జెఏసి నాయకులు వంతు బాలకృష్ణ, స్థానిక నాయకులు బొడ్డు వెంకటరమణ తదితరులు ఉన్నారు.

రాత్రికి రాత్రి ఇల్లు, దుకాణాలు కూల్చివేత

– రోడ్డున పడ్డ బాధిత కుటుంబాలు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ శివారు 216వ జాతీయ రహదారి పక్కన సర్వే నెంబర్ 94లో ఉన్న 8 దుకాణాలు, రెండు నివాస గృహాలను బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు జెసిబిలు ద్వారా కూల్చివేసి మమ్మలను రోడ్డుపైకి లాగేసారని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని గొల్లప్రోలు తాసిల్దార్ పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గున్నాబత్తుల శ్రీనివాస్, గొల్లప్రోలు జడ్పీటీసీ ఉలవకాయల నాగలావరాజు పరిశీలించినట్లుగా బాధితులు పేర్కొన్నారు. అర్ధరాత్రి నివాస గృహాలలో నిద్రిస్తున్న తమపై దాడికి తెగబడి విచక్షణారహితంగా మెడ పట్టుకుని దారుణంగా బయటకు లాగేసారని, దుర్భాషలాడుతూ విధ్వంసానికి పాల్పడ్డారని దుకాణాలు, ఇల్లు కోల్పోయిన బాధితులు లబోదిబోమంటున్నారు.వివరాల్లోకి వెళితే బద్ద నూకరాజు నుంచి డి పట్టా భూమిని ఉలవకాయల సాంబమూర్తి, హరీషల ఏసుబాబు, హరీషల నాగేశ్వరరావు, ఇస్రాపు కృష్ణ తదితరులు కొనుగోలు చేసి నివాస గృహాలు, జీవనోపాధికి దుకాణాలు నిర్మించుకుని జీవిస్తున్న తమపై రాత్రికి రాత్రి కొంతమంది దాడి చేసి దుకాణాలలో, ఇళ్లల్లో విలువైన సామాగ్రి, లక్ష నగదుతోపాటు వారసత్వంగా పెంచుకుంటున్న కోడిపుంజులను తీసుకువెళ్లిపోయినట్లు స్థానికులతోపాటు బాధితులు పేర్కొన్నారు. చేబ్రోలు ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 94 లో.56 సెంట్లు ప్రభుత్వం బండి బాట భూమి కలదు. ఈ భూమి వివాదం కోర్టులో పెండింగ్ ఉంది. దీనిపై ఫిర్యాదులు అందడంతో అధికారులు పరిశీలించి ఆ భూమిని స్వాధీనపరుచు

కోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశాలపై సంబంధిత అధికారులు ఆక్రమణదారులకు రెండు పర్యాయాలు నోటీసులు పంపించడం జరిగింది. ఈ నేపథ్యంలో రాత్రికి రాత్రి ఈ ఘటన సంభవించడంతో గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గున్నాబత్తుల శ్రీనివాస్ తెలియపరిచారు.

ప్లాటినం జూబ్లీ అలూమ్ని సెంటర్ భవన నిర్మాణానికి భూమిపూజ

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ఇండోర్ స్టేడియంలో గురువారం ఉదయం యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించనున్న ప్లాటినం జూబ్లీ అలూమ్ని సెంటర్ భవన నిర్మాణానికి ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమానికి రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణ ప్రసాద్ అతిథులుగా విచ్చేయగా జెఎన్‌టియుకె అలూమ్ని రిలేషన్స్ సెల్ స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఎన్.మోహన్‌రావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ అమెరికాలోని యుసిఇకె పూర్వ విద్యార్థి ముత్యాల భాస్కరరావు, భార్య సీతా ముత్యాల ప్లాటినం జూబ్లీ అలూమ్ని సెంటర్ భవనాన్ని నిర్మించేందుకు నడుం బిగించగా పూర్వ విద్యార్థుల సహకారంతో సేకరించిన నిధులతో నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. అలూమ్ని సెంటర్ భవన నిర్మాణానికి సాంకేతిక సహకారం అందించిన ఆర్&డి డైరెక్టర్ మరియు పూర్వ విద్యార్థి ప్రొ.వి.రవీంద్ర, పూర్వ విద్యార్థులు వైఎస్ఎన్.మూర్తి, గట్టి సత్యనారాయణ మరియు పూర్వ విద్యార్థులను ఉపకులపతి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్.ఉదయ కుమార్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎన్.ఉదయ కుమార్ సిద్ధాంత వ్యాసం "ఐసోలేషన్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫ్ సమ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఫ్రం మెడిసినల్ ప్లాంట్స్ అండ్ థెయిర్ డాకింగ్ స్టడీస్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది. ఎన్.ఉదయ కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని తిరుపతిలోని కృష్ణ తేజ ఫార్మశీ కాలేజీ ప్రొఫెసర్ డా.పి.జయచంద్రారెడ్డి మరియు కడపలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ డా.వి.రఘు మూర్తి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

మాట తప్పని ప్రభుత్వం ఇది

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

విజయనగరం,(మేజర్‌న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విశ్వసనీయతకు మారుపేరని, తమది మాట తప్పని ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.పింఛన్ల పెంపు, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాల అమలు, భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సన్నద్ధం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి వివిధ జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రజల కిచ్చిన హామీ మేరకు పింఛన్లను ప్రతీఏటా పెంచుతూ, జనవరి నుంచి రూ. 3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి 1 నుంచి 8 వరకు జిల్లా వ్యాప్తంగా పింఛన్ల పండుగను నిర్వహిస్తామని చెప్పారు. అలాగే రుణభారం నుంచి అక్కాచెల్లిమ్మలకు విముక్తి కల్గించేందుకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలను జనవరి 23 నుంచి 31 వరకు నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ.25వేల కోట్ల బకాయిలను 4 విడతల్లో రద్దు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఈ మేరకు ఇప్పటికే మూడు విడతల రద్దు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగో విడత ఆసరా విడుదల కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తామని చెప్పారు. సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా సుమారు రూ.14 కోట్ల వ్యయంతో, విజయవాడలో 19 ఎకరాల్లో నిర్మించిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జనవరి 19 న జరుగుతుందని చెప్పారు. భారత రత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరికీ చేరవేయాలన్న లక్ష్యంతో, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతీ సచివాలయం నుంచి కనీసం ఐదుగురు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. 45 ఏళ్లు పైబడిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ పేద మహిళలకు అండగా నిలిచేందుకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ చేయూత పథకం నాలుగో విడత ఫిబ్రవరి 5 నుంచి 14 అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రభుత్వ–ార్యక్రమాల అమలుపై వలంటీర్లకు వీడియో చిత్రాల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు స్ఫూర్తి నిచ్చేలా మూడు ప్రభుత్వ పథకాలపై చిత్రీకరించే బెస్ట్ టెస్ట్ మూవీస్‌కు నగదు బహుమతులును అందించనున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 15, 16 తేదీల్లో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఇచ్చి వలంటీర్లను సన్మానిస్తామని, అదేరోజు బెస్ట్ టెస్ట్ మూవీస్‌కు బహుమతి ప్రదానం ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి మంత్రి బూడి ముత్యాలనాయుడుతో పాటు, డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి డాక్టర్ పి.సురేష్‌బాబు, ఎంఎల్‌ఏలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా దీవెన కింద.. జిల్లాలో 35248 మంది విద్యార్థులకు చేకూరనున్న రూ.25.79 కోట్లు లబ్ది..

జిలా కలెకర్ వెంకట రమణా రెడి

తిరుపతి,(మేజర్‌న్యూస్): జగనన్న విద్యాదీవెన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 29న భీమవరం నుండి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, అధికారులు వర్చువల్ విధానంలో పాల్గొంటారన్నారు. జగనన్న విద్యా దీవెన క్రింద రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నీక్, ఫార్మసి మరియు అన్ని డిగ్రీ కోర్స్ లలో అర్హులైన ప్రతి ఎస్.సి, ఎస్.టి, బి.సి, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ అందించడం జరుగుతున్నదని, జగనన్న విద్యా దీవెన కార్యక్రమం క్రింద జిల్లాలోని అర్హులైన 35248 మంది విద్యార్థులకు జనవరి నుండి మార్చి వరకు గల ట్యూషన్ ఫీజుసుమారురూ.25.79కోట్లను ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా వారి తల్లులు మరియు విద్యార్థుల ఉమ్మడి ఖాతాలకు జమ చేయనున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుక

జంగారెడ్డిగూడెం టౌన్,(మేజర్‌న్యూస్): జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జంగారెడ్డిగూడెం లో జెట్టి గురునాథరావు కార్యాలయం వద్ద, జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి గురునాధరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మా గాంధీకి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జెట్టి గురునాథరావు మాట్లాడుతూ.. దేశం భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని దేశంలో ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని పారిశ్రామికంగా వ్యవసాయ రకంగా దేశాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ దేశాల్లో ఉన్నతంగా నిర్మించిందన్నారు.

సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

– అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

పెదపూడి,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పూర్తి స్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి మండలం వేంద్రలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. గడప గడప కు ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్సిపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు లబ్ది వివరిస్తుండగా ఒక్క జగన్మోహన్రెడ్డి హయాంలోనే తమకు అనేక సంక్షేమ పథకాలు అందాయని తామంత జగన్మోహన్రెడ్డికి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. జగన్మోహన్రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో తమ కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారంటూ ప్రజలు ఏ గడపకు వెళ్లిన ఆనందం, సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వేంద్ర సర్పంచ్ కోసూరి వాసు అధ్వర్యంలో ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం లభిచింది. గడపగడపలో ప్రజలు పెద్ద ఎత్తున శాలువాలు కప్పి పూలమాలలు వేసి హారతిలిచ్చారు. ప్రతి గడపలో ఎమ్మెల్యేకు ప్రజలు ఆనందంతో కరాచలనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి, జెడ్పిటిసి సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మారెడ్డి వెంకటరెడ్డి(చింత పండు), పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, పైన సొసైటీ డైరెక్టర్ పేపకాయల సూర్యనారాయణ(డీటీఎస్), మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నర్ల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం ఎంతో సంతృప్తినిచ్చింది

– అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

పెదపూడి, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే గా తన పదవి కాలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో సంతృప్తినిచ్చిందని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. పెదపూడి మండలం వేంద్రలో సర్పంచ్ కోసూరి వాసు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కట్ చేసి ముందుగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావుకు తినిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 239 రోజులు. 79 సచివాలయాలు, 59 గ్రామాల్లో తిరిగి 98వేల కుటుంబాలను కలిసి ప్రభుత్వ లబ్దిని వివరించామన్నారు. ప్రతి కుటుంబాన్ని కలిసి ప్రభుత్వ సంక్షేమం. అభివృద్ధిని వివరించాన్నారు. 239 రోజులు పాటు పార్టీ శ్రేణులు సమరోత్సాహంతో రోజురోజుకు ఉత్సాహంగా గడపగడపకు కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో తనను ఎంతో ఆదరించి అభిమానించి స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి, అలాగే పార్టీ శ్రేణులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ప్రజల మరల తనను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రి జగన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మండ రాజారెడ్డి, చింతపల్లి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్, కొల్లు పెద్దకాపు, సర్పంచులు. సుందరపల్లి ప్రమీళ, డి.మీనాక్షి కృష్ణ కుడిపూడి మాదవీలత శ్రీనివాస్, కెవివి సత్యనారాయణ, రాజుపాలెం ఉప సర్పంచి నాగుమళ్ల వీరభద్రరావు, ఎంపీటీసీ సభ్యులు చందాళ్ల పార్వతీ రమణ, పార్టీ నాయకులు సాంబత్తుల చంటి, తదితరులు పాల్గొన్నారు.

పెరవలిలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి గ్రామం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం డిసెంబర్ 28వ తేదీ గురువారం నిడదవోలు నియోజకవర్గ జి. శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది పెరవలి గ్రామం"గడప – గడపకు మన ప్రభుత్వం" అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారుల సమక్షంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగాఅందుతున్నాయా లేదా అని తెలుసుకోవడమే కాకుండా వారి అవసరాలను గుర్తించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఈ సందర్భంగా తెలిపారు. పెరవలి గ్రామం నందు గడపగడపకూ తిరుగుతూ. వృద్ధులు, అక్కాచెల్లెమ్మలు, యువతతో మాట్లాడారు. అన్నా.. రైతు భరోసా సాయం అందిందా.. అవ్వా, తాత పింఛన్ వస్తోందా.. ఆరోగ్యం బాగుందా.. అక్కా వైఎస్సార్ ఆసరా.. చేయూత.. అమ్మ ఒడి డబ్బులు పడ్డాయా అంటూ అప్యాయంగా పలకరించారు.

ప్రజలను సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిలోనూ నవరత్నాల ద్వారా లబ్ధి పొందుతున్నట్లు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఇప్పుడు జగనన్న ప్రభుత్వానికి తేడా వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి కులం,మతం, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదని ఎమ్మెల్యేతెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్,మండలం ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజని కిచ్చు,మండలం పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, గృహ సారధులు,వాలంటీర్స్ గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు తోటల పరిశీలన రైతాంగానికి ప్రత్యేక సూచనలు

బుట్టాయగూడెంరూరల్,(మేజర్‌న్యూస్): తుపానుతో దెబ్బతిన్న తోటల్ని పొగాకు బోర్డు అధికారులు పరిశీలించారు. మండలం లోని పలు గ్రామాల్లో వీరు సిటిఆర్ఐ శాస్త్ర వేత్తలతో కలిసి పర్యటించారు. రైతాంగానికి ప్రత్యేక సూచనలు చేశారు. కాండం కుళ్ళు తెగులు అక్కడక్కడా ఉందన్నారు. దీనితో దెబ్బతిన్న మొక్క తిరిగి కోలుకునే అవకాశం లేదన్నారు. కొత్తగా తెగుళ్లు సోకకుండా ఉండేందుకు అవసరమైన సస్య రక్షణ పద్ధతుల్ని వివరించారు. అమిస్టార్ వినియోగానివివరించారు.వీరితో పాటు జంగారెడ్డిగూడెం లోని 1,2 వేలం కేంద్రాల నిర్వహణా అధికారి కూడా "క్షేత్ర మిత్ర" మిత్ర బృందం లో ఉన్నారు. ఆర్ ఎం ఆది శేషయ్య, సిటీ ఆర్ఐ శాస్త్ర వేత్త వై సుబ్బయ్య రైతాంగానికి విలువైన సూచనలు చేశారు. బుట్టాయగూడెం, మర్రిగూడెం, సూరపవారి గూడెం, రెడ్డి గణపవరం, వేగవరం, చల్లావారిగుడెం తో పాటుగా మండల కేంద్రం జీలుగుమిల్లి లోనూ క్షేత్ర మిత్ర బృందం పర్యటించింది. మీచౌంగ్ తుపాను ఎఫెక్ట్ అంచనా ను కూడా వేసింది.

చిన్నారుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు..

హేలాపురి బాలోత్సవాలు దోహదం...

విద్యతోపాటు అన్ని సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులను భాగస్వామ్యం చేయాలి.. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

ఏలూరు,(మేజర్‌న్యూస్): హేలాపురి బాలోత్సవాలు నిర్వహణ ద్వారా చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయవచ్చని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం స్థానిక సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో హేలాపురి బాలోత్సవం– 4వ పిల్లల సంబరాల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం హేలాపురి బాలోత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యతో పాటు చిన్నారులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు చేయడానికి వారిలో వున్న నైపుణ్యాన్ని వెలికితీయవచ్చని కలెక్టర్ తెలిపారు. హేలాపురి బాలోత్సవాలు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అయిన దివంగత షేక్ సాబ్జి వారి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగేదని దురదుష్టవశాత్తు ప్రమాదానికి గురై మరణించడం వారు మనమధ్యలో లేకపోవడం దురదృష్టకరమన్నారు.జిల్లాస్థాయిలో 7మండలాలకు సంబంధించిన 137 స్కూల్స్ నుండి 7,500 మంది 69 అంశాల్లో పాల్గొనడం చాలా సంతోషదాయకమని అన్నారు. పెద్దల సమక్షంలో జరిగే కార్యక్రమాల నిర్వహణ కంటే చిన్నారుల కార్యక్రమాలు నిర్వహించడం కష్టసాధ్యమని కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు చాలా శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రేమానురాగాలను పెంచుకోవాలని కనీసం వారితో గడపడానికి సమయం కేటాయించాలని అన్నారు. తల్లిదండ్రులు ఇటువంటి కార్యక్రమాల్లో వారి పిల్లలను గెలుపుకోసం కాకుండా భాగస్వామ్యం చేయడం ద్వారా వారిలో స్ఫూర్తిని కలిగించనవారవుతారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం ద్వారా వారు మెంటల్ గా ఫోన్లకే పరిమితమవుతున్నారని పదోతరగతి వరకు ఫోన్లు ఇవ్వకుండా చూడాలని తెలిపారు. పిల్లల్లో ఎక్కువగా పౌష్టికాహార లోపిస్తుందని దీనికి ప్రధాన కారణాలు తినుబండారాలు, న్యూడిల్స్, బర్గర్లు, ఐస్ క్రీమ్స్ వంటివి అలవాటు చేయడమేనని వీటిని తగ్గించి మంచి పౌష్టికాహారం అందించేలాగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాప్రమాణాల మెరుగుకు నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేశారని ప్రభుత్వ పాఠశాలల్లో చదువున్న విద్యార్థులకు ట్యాబ్స్, వీడియో టివి ల ద్వారా విద్యాబోధనలు ఇంగ్లీషు మీడియం ద్వారా విద్యను అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించారు.

కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లోను భాగస్వామ్యం చేయాలని పిల్లలను అన్నారు. తల్లిదండ్రులు బాలోత్సవాల కార్యక్రమానికి వారి పిల్లలను వివిధ కళారూపాల్లో శిక్షణనిచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం మంచి పరిణామని ఆమె అన్నారు. అనంతరం గెలుపొందిన చిన్న